NE click
ePaper
www.shanmukhavelugu.com


RNI : APTEL / 2023 / 89152

షణ్ముఖ
SHANMUKHAVELUGU వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
PL.NO.IR/RNP/SV/26/2026

సంపుటి : 03 సంచిక : 248
ఆదివారం 20 సెప్టెంబర్ 2026 పేజీలు 8 వెల : రూ.3

Printed by Ongole. Published From Ongle, Nellore, Guntur, Markapur, Bapatla.



అమిత్ షాకు అస్వస్థత.. మెడికల్ కళాశాల ప్రారంభోత్సవానికి గైర్హాజరు

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, సెప్టెంబర్ 19)

హుబ్బల్లి: కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అస్వస్థతకు గురయ్యారు. షెడ్యూల్ ప్రకారం ఇవాళ (శనివారం) ఆయన కర్ణాటకలోని హుబ్బల్లిలో రూ.700 కోట్లతో నిర్మించిన కేఎల్ఈ జగద్గురు గంగాధర్ మహాస్వామిగళు మూరుసావిరమఠ్ మెడికల్ కళాశాల నూతన భవనంతోపాటు, 1,200 పడకల కేఎల్ఈ హాస్పిటల్ అండ్ మెడికల్ రీసెర్చ్ సెంటర్‌ను ప్రారంభించాల్సి ఉంది. ఈ క్రమంలో, శుక్రవారం రాత్రే ఆయన హుబ్బల్లిలోని హోటల్‌కు చేరుకున్నారు.

దీదీ పార్టీ అభ్యర్థి నామినేషన్ హైడ్రామా.. గంటల్లోనే యూటర్న్ : అక్కడ అస్వస్థతకు గురికావడంతో వైద్యుల సలహా మేరకు కార్యక్రమానికి హాజరుకాకుండా హోటల్‌లోనే ఉండిపోయారు. అమిత్ షా గైర్హాజరైన నేపథ్యంలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, కర్ణాటక వైద్య విద్యాశాఖ మంత్రి శరణ్ ప్రకాశ్ పాటిల్, ▶2లో

సీట్ల సర్దుబాటుపై నాదెండ్ల కీలక వ్యాఖ్యలు !



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 19)

ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల వేడి రాజుకుంది. మరి కొద్ది రోజులలో నోటిఫికేషన్ విడుదల కానుంది అని అంటున్నారు. ముందుగా మునిసిపాలిటీలు, కార్పోరేషన్లు ఆ తరువాత జెడ్పీటీసీ ఎంపీటీసీలు, చివరిలో పంచాయతీలకు ఎన్నికలు జరుగుతాయి. దాంతో కూటమి పార్టీల మధ్య ఎన్నికల చర్చ కూడా పెద్ద ఎత్తున సాగుతోంది. ఇదిలా ఉంటే కూటమిలోని మూడు పార్టీలు స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు ఏ విధంగా చేసుకుంటాయన్న ఆసక్తి అయితే ఏపీ రాజకీయాల్లో ఉంది. అదే సమయంలో జనసేన కోరినట్లుగా సీట్లు దక్కుతాయా అన్నది కూడా ఆ పార్టీలో చర్చగా ఉంది. ఈ క్రమంలో విశాఖలో జరిగిన ▶2లో

డీజే అవసరమా లోకేశ్.. మంత్రి ప్రకటనపై తీవ్ర విమర్శలు!



(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 19)

వినాయక నిమజ్జనాల్లో డీజే వాడితే ఎలాంటి అభ్యంతరం లేదని, పోలీసులు ఒక్క వాహనాన్ని కూడా సీజ్ చేయడానికి వీలులేదని మంత్రి నారా లోకేశ్ ఇచ్చిన ఆదేశాలపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మంత్రి లోకేశ్ సూచనలు పాటిస్తామని హోంమంత్రి వంగలపూడి అనిత కూడా ఎక్స్ (ట్విట్టర్) వేదికగా ప్రకటించడంపైనా అభ్యంతరాలు తెలియజేస్తున్నారు. రాజకీయంగా యువతను ఆకట్టుకోవడానికే ఈ రకమైన ప్రకటనలు చేయడాన్ని బాధ్యతారాహిత్యంగా భావించాలని విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ విషయంలో మంత్రులు లోకేశ్, అనిత గతంలో ప్రభుత్వం చేసిన చట్టాలు తెలుసుకోవాలని రిటైర్డ్ డీజీ ఏబీ వెంకటేశ్వరరావు ట్వీట్ చేశారు. భక్తిశ్రద్ధలతో జరుపుకోవాల్సిన వినాయక నిమజ్జనోత్సవాల్లో డీజే శబ్దాలకు పలువురు ఇబ్బందులు పడుతున్నారని చెబుతున్నారు. అంతేకాకుండా డీజే శబ్దాలు తట్టుకోలేక రాష్ట్రంలో ఇప్పటికే ముగ్గురు మరణించారని గుర్తు చేస్తున్నారు. అనంతపురం జిల్లా సోమందేవపల్లిలో తాజాగా ఒకరు డీజే శబ్దాలతో గుండెపోటుకు గురై మరణించారు. ఏటా ఇలాంటి ఘటనలు నమోదు అవుతున్నాయని పరిశీలకులు చెబుతున్నారు. అయితే ఓట్ల రాజకీయం కోసం ధ్వని కాలుష్యాన్ని అరికట్టాల్సిన ప్రభుత్వాలే డీజేలను ప్రోత్సహించేలా నడుచుకోవడంపై సర్వత్రా నిరసనలు వెల్లువెత్తుతున్నాయి.

డీజే అంటే డిస్క్ జాకీ అని అర్థం. సాధారణ శబ్దాలకు మించి అత్యధిక డెసిబెల్స్ తో ▶2లో

నా జీవితం ధన్యమైంది..

ప్రాణం ఉన్నంతవరకు ఈ క్షణాన్ని గుర్తుపెట్టుకుంటాను



విశాఖలో 28,445 కుటుంబాలకు
ఇళ్ల పట్టాల పంపిణీ
మీ ఇంటిపై సర్వ హక్కులు మీవేనని సీఎం
చంద్రబాబు భరోసా
విశాఖను విశ్వనగరంగా
తీర్చిదిద్దుతామని భారీ ప్రకటన
గోదావరి జలాలతో నగర నీటి కష్టాలు
శాశ్వతంగా తీరుస్తామని హామీ
గత ప్రభుత్వ పాలనలో
భూ కబ్జాలు, కూల్చివేతలపై తీవ్ర విమర్శలు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 19)

విశాఖ నగరంలోని వేలాది పేద కుటుంబాల దశాబ్దాల కల నెరవేరింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమం ద్వారా 28,445 కుటుంబాలకు వారు నివసిస్తున్న ఇళ్లపై సర్వ హక్కులు కల్పిస్తూ పట్టాలు పంపిణీ చేశారు. శనివారం విశాఖలో జరిగిన సభలో ఆయన లబ్ధిదారులకు కన్వీనియన్స్ డీడ్స్ అందజేశారు. ఈ నిర్ణయంతో వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపామని అన్నారు. వేలాది కుటుంబాల దశాబ్దాల కల సాకారమైన వేళ వారి ముఖాల్లో వెల్లివిరిసిన ఆనందాన్ని చూసి, "మీ ముఖాల్లో ఈ ఆనందం చూస్తే నా జీవితం ధన్యమైంది. నా ప్రాణం ఉన్నంతవరకు ఈ క్షణాన్ని గుర్తుపెట్టుకుంటాను" అంటూ చంద్రబాబు భావోద్వేగంతో ప్రసంగించారు. ఇది కేవలం పట్టాల పంపిణీ కాదని, పేద ప్రజల ఆత్మగౌరవానికి, వారి పిల్లల భవిష్యత్తుకు చేస్తున్న పట్టాభిషేకం అని ఆయన అభివర్ణించారు.

దశాబ్దాల నిరీక్షణకు తెర.. సర్వ హక్కులు మీవే! : "కూడు, గూడు, గుడ్డ అనేది మా విధానం. 40 ఏళ్ల క్రితమే ఎన్టీఆర్ పేదలకు పక్కా ఇళ్లు ఇవ్వాలని సంకల్పిస్తే, అదే స్ఫూర్తితో మేము పనిచేస్తున్నాం" అని చంద్రబాబు గుర్తుచేశారు. దశాబ్దాలుగా సొంత కష్టార్జితంతో నిర్మించుకున్న ఇళ్లలో నివసిస్తున్నా, వాటిపై పూర్తి హక్కు లేదనే వేదనతో జీవిస్తున్న లక్షలాది మందికి ఈ పట్టాభిషేకం ద్వారా విముక్తి కల్పించామన్నారు.

"నిన్నటి వరకు మీ ఇంటిపై మీకు హక్కు లేదు. కానీ ఈరోజు నుంచి మీ ఇంటి మీద సర్వ హక్కులు మీవే. ఇకపై అనుమానం లేదు, వివాదం లేదు, భయం లేదు. తిరుగులేని హక్కు మాత్రమే ఉంటుంది" అని ఆయన భరోసా ఇచ్చారు. విశాఖ నగర పరిధిలోని గాజువాక, పెందుర్తి, భీమిలి, గోపాలపట్నం సహా 111 మండలాల్లోని 399 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న 19.33 లక్షల చదరపు గజాల భూమిని క్రమబద్ధీకరించి, రూ. 8,874 కోట్ల రిజిస్ట్రేషన్ విలువైన ఆస్తిని ప్రజలకు అప్పగించామని తెలిపారు. "నిన్నటి వరకు అప్పు కావాలంటే గ్యారెంటీ లేని మీరు, ఈరోజు ఈ ప్రభుత్వం ఇచ్చిన పట్టాతో ఏ బ్యాంకులోనైనా స్వేచ్ఛగా రుణం పొందవచ్చు" అని ఆయన స్పష్టం చేశారు.

మిగిలిన వారికీ త్వరలోనే పట్టాలు.. అధికారులకు ఆదేశాలు : ఈ కార్యక్రమంతోనే ఆగమని, వివిధ కారణాలతో ఆగిపోయిన మరో 35 కాలనీల్లోని 10,000 కుటుంబాలకు, వివాదాల్లో ఉన్న పంచగ్రామాల పరిధిలోని 12,149 మందికి కూడా త్వరలోనే పట్టాలు అందించి శాశ్వత హక్కులు కల్పిస్తామని చంద్రబాబు సభాముఖంగా హామీ ఇచ్చారు. "దేవాలయ భూముల వివాదాలను కోర్టుల ద్వారా పరిష్కరించి, వీలైనంత తొందరగా ▶మిగతా 2లో

మేం ఒకరిపై ఒకరం గూఢచర్యం చేసుకుంటాం: చైనాపై ట్రంప్ వ్యాఖ్యలు



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, సెప్టెంబర్ 19)

చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ త్వరలో సతీసమేతంగా అమెరికా పర్యటనకు వెళ్లనున్నారు. ఈ నేపథ్యంలో అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బీజింగ్‌ను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. చైనా-అమెరికా మధ్య మంచి సంబంధాలు ఉన్నాయని అన్నారు. అదే సమయంలో ఇరుదేశాలూ పరస్పరం గూఢచర్యం చేసుకుంటాయని పేర్కొన్నారు. గతంలో తమ అధికారి ఒకరు మాట్లాడుతూ.. అగ్రరాజ్యంపై చైనా గూఢచర్యం చేస్తోందని చెప్పినట్లు గుర్తు చేసుకున్నారు. అయితే తాము కూడా బీజింగ్ విషయంలో అదే పని చేస్తుండడంతో దాన్ని అంతగా పట్టించుకోలేదని తెలిపారు."జిన్‌పింగ్ వచ్చే వారం అమెరికాకు వస్తారు. ఇతర దేశాలతో సంబంధాలు అంత బాగా లేకపోయినా.. మాకు చైనాతో మంచి అనుబంధం ఉంది. ఆయనతో సమావేశానికి ఆసక్తిగా ఎదురు చూస్తున్నా. ఆ చర్చల్లో పలు కీలక ఒప్పందాలు చేసుకోబోతున్నాం. ప్రతి ఒప్పందం వెనక ఓ స్పష్టమైన ఉద్దేశం ఉంటుంది" అని ట్రంప్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

జిన్‌పింగ్ అమెరికా పర్యటన..

ఈ నెలాఖరులో చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్.. సతీమణి పెంగ్ లియువాన్‌తో కలిసి అమెరికా పర్యటన కు వెళ్లనున్నారు. ట్రంప్ ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లి మరీ ఆయనను స్వాగతించనున్నట్లు తెలుస్తోంది. వాషింగ్టన్ డీసీకి సమీపంలోని సైనికస్థావరంలో ఉన్న ఎయిర్‌పోర్ట్‌కు వెళ్లి జిన్‌పింగ్ దంపతులను అధ్యక్షుడు ▶2లో

కరవులో రైతాంగం.. దోపిడీలో కూటమి ప్రభుత్వం

తప్పుడు హామీలతో ప్రజలను నమ్మించి కూటమి
అధికారంలోకి వచ్చిందంటూ పేర్ని నాని ధ్వజం
సూపర్ సిక్స్ హామీలు ప్రకటనలకే పరిమితం అయ్యాయని విమర్శ
ప్రజల నుంచి ప్రభుత్వానికి గుణపాఠం తప్పదని హెచ్చరిక



(షణ్ముఖ వెలుగు,
అమరావతి,సెప్టెంబర్ 19)

అధికార పీఠం ఎక్కేందుకు ఊహాజనిత హామీలతో ప్రజలను నమ్మించి, అధికారంలోకి వచ్చాక ఆ హామీలను పూర్తిగా పక్కనబెట్టేసిందని కూటమి ప్రభుత్వంపై మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నాయకుడు పేర్ని నాని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రవ్యాప్తంగా సాగునీరు అందక, సరైన ప్రణాళికలు లేక కరవు కోరల్లో చిక్కుకుని రైతాంగం అల్లాడిపోతుంటే... కూటమి నాయకులు మాత్రం పాలనను గాలికి వదిలేసి రాష్ట్రాన్ని దోచుకోవడంలో నిమగ్నమయ్యారని ధ్వజమెత్తారు.గతంలో జగన్ అందించిన పారదర్శక సంక్షేమ పథకాల కంటే మిన్నగా పథకాలు ఇస్తామంటూ ఇచ్చిన 'సూపర్ సిక్స్' హామీలు ఇప్పుడు ప్రకటనలకే పరిమితమయ్యాయని విమర్శించారు. ప్రభుత్వ అశాస్త్రీయ విధానాలు, మోసపూరిత వైఖరిపై నియోజకవర్గాల వారీగా ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత మొదలైందని, ఇప్పటికే పలు ప్రాంతాల్లో ▶2లో

స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో యువతకు కొత్త అవకాశాలు మోదీ



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ, సెప్టెంబర్ 19)

భారత్ పలు దేశాలతో కుదుర్చుకున్న స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలు దేశీయ యువతకు కొత్త అవకాశాలను కల్పిస్తాయని ప్రధాని మోదీ తెలిపారు. దేశీయ నైపుణ్యాలపై ప్రపంచవ్యాప్తంగా విశ్వాసం పెరిగిందన్నారు. వర్చువల్‌గా నిర్వహించిన రోజ్‌గార్ మేళాలో ఆయన ఈ మేరకు వ్యాఖ్యనించారు. కొత్తగా ఎంపికైన అభ్యర్థులకు ▶2లో

తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి కలిపారనే విషప్రచారాన్ని ఆపండి: రోజా

వైసీపీ హయాంలో లడ్డూ కల్తీ వార్తలను ఖండించిన రోజా
భక్తుల మనోభావాలతో ఆడుకోవద్దని వ్యాఖ్య
జంతువుల కొవ్వు కలిసిందని చంద్రబాబు తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శ

(షణ్ముఖ వెలుగు, అమరావతి,సెప్టెంబర్ 19)

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో వాడే నెయ్యి కల్తీపై సాగుతున్న ప్రచారాన్ని ఖండిస్తూ వైసీపీ నాయకురాలు, మాజీ మంత్రి రోజా సామాజిక మాధ్యమాల వేదికగా తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. స్వామివారి ▶2లో



మొదటిపేజీ తరువాయి

నా జీవితం ధన్యమైంది..

మీ అందరికీ న్యాయం చేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుంది" అని ఆయన కలెక్టర్‌కు వేదిక నుంచే ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రంలో అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న ప్రతి పేదవాడికీ హక్కు పత్రాలు అందించి, వారి ఆత్మగౌరవాన్ని కాపాడటమే తమ లక్ష్యమని ఆయన పునరుద్ఘాటించారు.

దాన్ని నిర్వహించాలంటే ఏనుగును మేపినట్టే!

గత ఐదేళ్ల పాలనపై చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. "గత ఐదేళ్లు ఒక పీడకల. రూ.10 లక్షల కోట్ల అప్పులు, ఎక్కడ చూసినా కుంభకోణాలు, భూకబ్జాలు, కల్తీ మద్యంతో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారు. ప్రశాంతమైన ఉత్తరాంధ్రలో అలజడి సృష్టించారు. శుక్రవారం వచ్చిందంటే ఏ ఇంటిని కూలుస్తారో తెలియని భయానక వాతావరణం ఉండేది" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "విశాఖను రాజధాని చేస్తామంటూనే, రుషికొండపై ఋషులు తపస్సు చేసిన చోట ప్యాలెస్‌లు కట్టుకున్నారు. ఆ ప్యాలెస్‌ను ఏం చేయాలో కూడా అర్థం కాని దుస్థితిలో మేమున్నాం. దాన్ని నిర్వహించాలంటే ఏనుగును మేపినంత ఖర్చు అవుతుంది" అని ఎద్దేవా చేశారు. "నాడు కబ్జాలు, కూల్చివేతలు ఉంటే.. నేడు హక్కులు, భరోసా ఇస్తున్నాం. విధ్వంసం నుంచి వికాసం వైపు, భయం నుంచి భరోసా వైపు, నిరాశ నుంచి కొత్త ఆశల వైపు రాష్ట్రాన్ని నడిపిస్తున్నాం" అని ఆయన ఉద్ఘాటించారు.

విశాఖ ఇక విశ్వనగరం.. నీటి సమస్యకు ఎన్డీయే గ్యారెంటీ!

విశాఖపట్నం భవిష్యత్తుపై చంద్రబాబు స్పష్టమైన దార్శనికతను ఆవిష్కరించారు. "రాబోయే రోజుల్లో విశాఖ ఒక విశ్వనగరంగా మారబోతోంది. ఇది ఇక అన్‌స్టాపబుల్. గూగుల్, రిలయన్స్ డేటా సెంటర్లు, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టులతో పాటు అనేక ఐటీ పరిశ్రమలు వస్తున్నాయి. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ఒక గేమ్ ఛేంజర్‌గా మారనుంది" అని ఆయన ప్రకటించారు. విశాఖ నీటి సమస్యపై కొందరు చేస్తున్న దుష్ప్రచారాన్ని తిప్పికొడుతూ, "ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తగ్గినా, ముందుచూపుతో మేము పూర్తి చేసిన పోలవరం ఎడమ కాలువ ద్వారా అనకాపల్లికి నీళ్లు తెచ్చాం. ఇప్పుడు అదే కాలువను విశాఖ వరకు పొడిగించి, గోదావరి జలాలతో నగర దాహార్తిని శాశ్వతంగా తీర్చే బాధ్యత మా ఎన్డీయే ప్రభుత్వానిది. భవిష్యత్తులో విశాఖకు నీటి కొరత ఉండదు, ఇది మా గ్యారెంటీ" అని చంద్రబాబు గట్టిగా హామీ ఇచ్చారు.

అభివృద్ధికి అండగా నిలవండి.. 2047 లక్ష్యం మనదే!

పరిశ్రమలు తెచ్చి అవకాశాలు కల్పించడం తమ బాధ్యత అని, వాటిని అందిపుచ్చుకుని యువత ఎదగాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. "విశాఖ ఉక్కును కాపాడింది ఎన్డీయే ప్రభుత్వం. రైల్వే జోన్‌ను రియాలిటీగా మార్చింది మేము. పేదరికం లేని సమాజం, ఆర్థిక అసమానతలు తగ్గడమే మా లక్ష్యం" అని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటిని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, 'స్వచ్ఛాంధ్ర'లో భాగస్వాములు కావాలని కోరారు. "2047 నాటికి 'వికసిత భారత్'తో దేశం ప్రపంచంలో నంబర్ వన్ అవుతుంది. అదే సమయంలో 'స్వర్ణాంధ్ర 2047' లక్ష్యంతో మన రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలుపుతాం. ప్రపంచంలోనే తెలుగు జాతిని అత్యంత శక్తివంతమైన జాతిగా తీర్చిదిద్దే బాధ్యత మనందరిదీ" అని పిలుపునిస్తూ ఆయన తన ప్రసంగాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నాదెండ్ల మనోహర్, నారాయణ, టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఇతర కూటమి నాయకులు పాల్గొన్నారు.

అమిత్ షాకు అస్వస్థత..
మెడికల్ కళాశాల
ప్రారంభోత్సవానికి గైర్హాజరు

మాజీ సీఎం బసవరాజ్ బొమ్మై ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా కేఎల్ఈ సొసైటీ ఛైర్మన్, రాజ్యసభ మాజీ ఎంపీ ప్రభాకర్ కోరే మాట్లాడుతూ.. ఈ చరిత్రాత్మక కార్యక్రమానికి అమిత్ షా హాజరు కావాల్సి ఉన్నప్పటికీ.. ఆరోగ్య కారణాల రీత్యా దూరంగా ఉన్నారని వెల్లడించారు.

డీజే అవసరమా లోకేశ్..
మంత్రి ప్రకటనపై తీవ్ర విమర్శలు!

భారీ ధ్వని తరంగాలు విడుదల చేయడం వీటి ప్రత్యేకత. వినాయక నిమజ్జనాలు, పెళ్లిళ్లు వంటి వేడుకల్లో వీటిని ఏర్పాటు చేస్తున్నారు. అయితే డీజే సౌండ్స్ వల్ల అనేక అనర్థాలు జరుగుతుండటంతో డీజేల వినియోగంపై ప్రభుత్వం కొన్ని పరిమితులు విధించింది. నిజానికి మనుషులు 60 నుంచి 70 డెసిబెల్స్ శబ్దాలను మాత్రమే గ్రహించగలరని అంటున్నారు. అయితే డీజే సౌండ్స్ మాత్రం 120 నుంచి 150 డెసిబెల్స్ వరకు ఉంటున్నాయి. దీంతో బలహీనమైన గుండె ఉన్నవారితోపాటు చిన్నపిల్లలు, వృద్ధులు ప్రాణాపాయానికి గురవుతున్నారు. కొందరికి వినికిడి సమస్య తలెత్తుతోంది. భారీ శబ్దాలను వినడం వల్ల చెవిలో ఇంటర్నల్ హెయిర్ సెల్స్ దెబ్బతిని చెవుడికి గురవుతున్నారని చెబుతున్నారు.

నిబంధనల ప్రకారం నివాస ప్రాంతాల్లో డీజేని వినియోగించడం నిషేధం. ఒకవేళ పోలీసు అధికారుల అనుమతితో వినియోగించినా పగటిపూట 55 డెసిబెల్స్ సౌండ్ మించకూడదని నిబంధనలు స్పష్టం చేస్తున్నాయి. ఇక రాత్రిపూట అయితే 45 డెసిబెల్స్ కన్నా తక్కువ సౌండునే ఉంచాలి. ఇక రాత్రి పది తర్వాత ఎటువంటి లౌడ్ స్పీకర్లు వాడకూడదని ప్రభుత్వం నిషేధాజ్ఞలు విధించింది. అయితే ప్రభుత్వ నిబంధనలు ఇలా ఉండగా, మంత్రి లోకేశ్ డీజే బాక్సులు వాడుకోవచ్చని బహిరంగంగా ప్రకటన చేయడంపైనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయని చెబుతున్నారు.

సంప్రదాయం ఏం చెబుతోంది?

మంత్రి నారా లోకేశ్ ప్రకటన సనాతన హిందూ ధర్మానికి వ్యతిరేకంగా ఉందని ప్రత్యర్థులు విమర్శలు చేస్తున్నారు. హిందూ సనాతన ధర్మం, ఆగమ శాస్త్రం ప్రకారం వినాయక చవితి ఉత్సవాలకు, నిమజ్జనానికి స్పష్టమైన ఆధ్యాత్మిక నియమాలు ఉన్నాయి. వినాయక పూజ ఎప్పుడూ ప్రశాంతమైన, సాత్విక వాతావరణంలో జరగాలి. వేద మంత్రాలు, భజనలు, కీర్తనలు, డప్పులు, తాళాలు, మృదంగాలు వంటి సాంప్రదాయ వాయిద్యాలతో స్వామివారిని కీర్తించడం ఆచారం. ఇవి మనసుకు ప్రశాంతతను, సానుకూల శక్తిని ఇస్తాయని చెబుతున్నారు. కానీ, డీజే సంస్కృతికి తావు లేదని పండితులు చెబుతున్నారు. శాస్త్రాలలో ఎక్కడా విపరీతమైన శబ్దాలు చేసే డీజేలు, కర్ణకఠోరమైన పాటలకు అసభ్యంగా నృత్యం చేయడం వంటివి చెప్పబడలేదని గుర్తు చేస్తున్నారు. పూర్తిగా ఆధునిక కాలంలో, వ్యక్తిగత ఆనందం, ఆర్భాటం కోసం వచ్చి చేరిన పోకడగా అభివర్ణిస్తున్నారు. నిమజ్జనం అంటే కేవలం ఊరేగింపు కాదని, భక్తిభావంతో పూజించిన విగ్రహాన్ని నీటిలో లీనం చేయడం ద్వారా 'ప్రకృతిలో కలిసిపోవడమనే' తాత్వికతను చాటిచెప్పడమే అంటున్నారు. కానీ, ప్రస్తుతం ఊరేగింపులలో హడావుడి చేయడమే ఎక్కువగా ఉందని అంటున్నారు.

సీట్ల సర్దుబాటుపై
నాదెండ్ల కీలక వ్యాఖ్యలు !

జనసేన ఆత్మీయ సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ కీలక వ్యాఖ్యలు చేశారు. స్థానిక ఎన్నికలల్లో సీట్లపైన ఎవరూ తొందరపడవద్దు అంటూ క్యాడర్ కి సూచించారు.

కమిటీ ఏం చెప్పింది :

ఇక జనసేన తరఫున స్థానిక సంస్థల ఎన్నికల్లో సీట్ల విషయం మీద నియమించిన కమిటీ ఏ రకమైన నివేదిక ఇచ్చిందో కూడా పార్టీ సమావేశంలో నాదెండ్ల మనోహర్ పంచుకున్నారు. జనసేన కమిటీ ప్రతీ పార్లమెంట్ పరిధిలో ఏ పార్టీకి ఎంత బలం ఉంది అన్నదే నిర్ధారించి నివేదిక ఇచ్చింది అని అన్నారు. అంతే తప్ప ఎవరిని అభ్యర్థిగా పెట్టాలి అని చెప్పలేదని స్పష్టం చేశారు. అభ్యర్థుల గురించి చర్చ ఉండదని కేవలం పార్టీల మధ్యనే చర్చ అని కూడా ఆయన క్లారిటీ ఇచ్చారు. తొందరలో టీడీపీ అధినేత చంద్రబాబు జనసేన నుంచి పవన్ బీజేపీ నేతలు కలసి నిర్వహించే సమావేశంలో సీట్ల విషయం తేలుతుందని నాదెండ్ల అన్నారు. ఇంకా అంతదాకా వ్యవహారం రానందువల్ల పార్టీ నేతలు కానీ కార్యకర్తలు కానీ ఊహాగానాలు నమ్మవద్దు అని నాదెండ్ల కోరారు.

ఎన్డీయేని గెలిపించాలి :జనసేన ఎక్కడ పోటీలో ఉన్నా గెలిపిస్తూనే మొత్తం ఎన్డీయే కూటమిని గెలిపించేందుకు అంతా కృషి చేయాలని కోరారు నూటికి నూరు శాతం సీట్లు ఎన్డీయే పరం కావాలని నాదెండ్ల కోరారు. జనసేన నాయకులు కార్యకర్తలు ప్రతీ ఇంటికీ వెళ్లి జనసేన చేసిన అభివృద్ధి కార్యక్రమలాతో పాటు ఎన్డీయే ప్రభుత్వం ఏపీలో చేసిన కార్యక్రమాల గురించి వివరించాలని నాదెండ్ల దిశా నిర్దేశం చేశారు. ప్రతీ ఒక్క ఓటరుని కలవాలని ఆయన సూచించారు. ప్రతీ ఓటూ చాలా ఇంపార్టెంట్ అని కూడా చెప్పారు.

విశాఖ గెలుపుతోనే :విశాఖ గురించి కూడా నాదెండ్ల ప్రస్తావించారు. విశాఖ ఎన్నికలు చాలా ప్రాధాన్యతను కలిగి ఉంటాయని అన్నారు. ఉత్తరాంధ్రా మొత్తం మీద ఆ ప్రభావం పడుతుందని అన్నారు. అందువల్ల విశాఖలో జరిగే కార్పోరేషన్ ఎన్నికలను కార్యకర్తలు ఒక సవాల్ గా తీసుకోవాలని కోరారు. ఇప్పటి నుంచే కార్యకర్తలు అంతా జనంతో మమేకం కావాలని వరసబెట్టి ఎన్నికలు ఉన్నాయని ఎక్కువ సమయం కూడా లేదని నాదెండ్ల చెప్పారు.

ఇంతకీ సీట్లు ఎన్ని :మొత్తానికి నాదెండ్ల చెప్పిన విషయాలు చూస్తే ఏపీలో ఏ ఒక్క పార్టీకి అధికారికంగా సీట్లు అయితే ఖరారు కాలేదు. అంతవరకూ బాగానే ఉన్నా జనసేనకు ఎన్ని సీట్లు ఇస్తారు అన్న కార్యకర్తల ప్రశ్నలకు తగిన జవాబు అయితే రాలేదని అంటున్నారు. జనసేన అయితే 30 శాతం సీట్లు తమకు కేటాయించాలని ఒక ఫార్ములాను చెప్పింది. ఆ విధంగా చూస్తే విశాఖ కార్పోరేషన్ లో జనసేనకు 35 దాకా డివిజన్లు రావాలి. ఇదే నిష్పత్తిలో అన్ని చోట్లా దక్కాలి. అందుకే జనసేన నేతలు ఉత్సుకతను ప్రదర్శిస్తున్నారు. ఆ విధంగా సీట్ల షేరింగ్ జరుగుతుందా లేదా అన్నది అయితే తేలలేదు. త్వరలో జరిగే ఎన్డీయే భేటీలో తేలుతుందని అంటున్నారు. అంతవరకూ జనసేనలో ఈ ఉత్సుకత ఉత్కంఠ తప్పవని అంటున్నారు.

కరవులో రైతాంగం..
దోపిడీలో కూటమి ప్రభుత్వం

బాధితులు రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలుపుతున్నారని గుర్తుచేశారు. ఈ ప్రజాగ్రహం నుంచి తప్పించుకునేందుకే కూటమి నాయకత్వం ప్రతిరోజూ కొత్త నాటకాలకు తెరలేపుతోందని, ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే రాబోయే రోజుల్లో ప్రజల నుంచి కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని పేర్ని నాని హెచ్చరించారు.

స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో యువతకు కొత్త అవకాశాలు మోదీ

51 వేల కంటే ఎక్కువ నియామక పత్రాలను జారీ చేశారు.

'భారత్ ఇప్పటివరకూ 40 స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలపై సంతకాలు చేసింది. వ్యాపారులు, రైతులు, మహిళలు.. ఇలా ప్రతి ఒక్కరికీ కొత్త అవకాశాలు లభిస్తాయి. ప్రపంచంలోనే మూడో ఆర్థిక వ్యవస్థగా భారత్ ఎదిగింది. గుర్తింపు పొందిన స్టార్టప్‌లు దాదాపు సగం వరకు టైర్-2 టైర్-3 నగరాల నుంచే పుట్టుకొస్తున్నాయి. దేశీయ లక్ష్యాల సాధనకు యువతే కీలకం' అని మోదీ అన్నారు. యువతకు సమగ్ర అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమన్నారు.

తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి కలిపారనే
విషప్రచారాన్ని ఆపండి: రోజా

ప్రసాదాలు అత్యంత పవిత్రమైనవని... కేవలం రాజకీయ లబ్ధి పొందాలనే దురుద్దేశంతో కోట్లమంది భక్తుల నమ్మకాలతో, భావోద్వేగాలతో ఆడుకోవడాన్ని కూటమి నేతలు తక్షణమే కట్టిపెట్టాలని డిమాండ్ చేశారు.శ్రీవారి బ్రహ్మోత్సవాల వేళ నిజమేంటో స్పష్టంగా బయటపడిందని పేర్కొన్న రోజా... జగన్ హయాంలో కల్తీ జరిగిందంటూ వైసీపీపై చేస్తున్న విషప్రచారానికి స్వస్తి పలకాలన్నారు. జగన్ పాలన పచ్చిపాలు లాంటిదని, అక్కడ కల్తీకి ఎంతమాత్రం ఆస్కారం లేదని అన్నారు. నాణ్యతా ప్రమాణాలకు విరుద్ధంగా ఉన్న నెయ్యి ట్యాంకర్లను టీటీడీ బోర్డు తనిఖీల్లోనే తిరస్కరించి వెనక్కి పంపినప్పుడు, ఆ నెయ్యి ప్రసాదాల్లో కలవలేదని స్పష్టమవుతున్నా, జంతువుల కొవ్వు కలిసిందంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు అసత్య ప్రచారం చేయడం భక్తుల మనోభావాలను తీవ్రంగా గాయపరచడమేనని రోజా తన పోస్ట్‌లో నిలదీశారు.

మేం ఒకరిపై ఒకరం గూఢచర్యం
చేసుకుంటాం: చైనాపై ట్రంప్ వ్యాఖ్యలు

స్వాగతించే అవకాశం ఉందని వైట్‌హౌస్ అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈ పర్యటనలో భాగంగా ఇరు దేశాల నేతలతో ప్రముఖ టెక్ దిగ్గజాలు ఎలాన్ మస్క్, సుందర్ పిచాయ్, టిమ్ కుక్, మైఖేల్ డెల్, జెఫ్ బెజోస్, జెన్సన్ హువాంగ్, శామ్ ఆల్ట్‌మన్, జేన్ ఫ్రేజర్ సమావేశమయ్యే అవకాశం ఉంది. ఈ భేటీలో కృత్రిమ మేధపైనా చర్చలు జరిగే అవకాశం ఉంది.

మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత
మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, సెప్టెంబర్ 19)

మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం మనందరి బాధ్యత అని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని 31వ వార్డు రాజ్యలక్ష్మి కాలనీలో "స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర -స్వచ్ఛ మార్కాపురం" కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాజ్యలక్ష్మి కాలనీలో పేరుకుపోయిన చెత్త, చెదారాలను స్వయంగా చీపురు పట్టి మునిసిపల్ అధికారులు మున్సిపల్ సిబ్బందితో కలసి పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిచే "స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" గురించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ రాజ్యలక్ష్మి కాలనీలో చెత్త, చెదారలను మున్సిపల్ సిబ్బందితో కలసి పరిశుభ్రం చేశామని, ఖాళీగా ఉన్న సొంత భూములు యజమానులు స్వచ్ఛందంగా పరిశుభ్రంగా ఉంచుకోవాలని లేకపోతే ఆ చుట్టుపక్కల నివసిస్తున్న వారు పలు రోగాల బారిన పడతారన్నారు. అలా పరిశుభ్రంగా ఉంచుకోకపోతే మున్సిపల్ అధికారులు తగు చర్యలు తీసుకుంటారన్నారు. మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు ఆరోగ్యంగా ఉంటారని, తద్వారా జిల్లా కేంద్రమైన మార్కాపురం పట్టణం ఆహ్లాదకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డివిఎస్ నారాయణరావు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు, ఆయా వార్డు ప్రజలు పాల్గొన్నారు.

పట్టణంలోని శివారు ప్రాంతాలను కూడా అభివృద్ధి చేస్తాం
మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, సెప్టెంబర్ 19)

మార్కాపురం పట్టణంలోని శివారు ప్రాంతాలను కూడా అభివృద్ధి చేస్తామని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి తెలిపారు. పట్టణంలోని 14వ వార్డులో శివారు ప్రాంతమైన చెన్నరాయుడుపల్లిలో పలు అభివృద్ధి పనులకు శనివారం ఎమ్మెల్యే శంకుస్థాపనలు చేశారు. చెన్నారాయుడిపల్లిలో రూ.15లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఎన్నో ఏళ్లుగా చెన్నారాయుడుపల్లిలో పాడుబడి ఉన్న త్రాగునీటి ట్యాంకు శిథిలావస్థకు చేరుకున్న మీదట స్థానిక ప్రజల కోరిక మేరకు రూ.8 లక్షలతో నూతన నీటి ట్యాంకు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన మార్కాపురం పట్టణంలోని ప్రతి వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామన్నారు. దానికి నిదర్శనమే శివారు ప్రాంతమైన చెన్నరాయుడు పల్లిలో రూ.23 లక్షలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది, పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు, స్థానిక వార్డు ప్రజలు పాల్గొన్నారు.



స్వచ్ఛతతోనే స్వర్ణాంధ్ర సాధ్యం
ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, సెప్టెంబర్ 19)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా శనివారం కనిగిరి పట్టణంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహించారు. ప్రజల భాగస్వామ్యంతో పరిసరాల పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఎం ఎస్ ఆర్,శ్రీనివాస థియేటర్ వీధిలో ప్రత్యేక పారిశుధ్య డ్రైవ్ చేపట్టి ప్రధాన డ్రైన్లను శుభ్రం చేశారు.భారీ మానవహారం నిర్వహించి పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు స్వర్ణాంధ్ర--స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ చేశారు.కనిగిరి ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల ప్రాంగణంలో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలను తొలగించి పరిసరాలను పరిశుభ్రం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో ప్రజలు భాగస్వాములు కావాలని సూచించారు. నెట్ జీరో నైబర్‌హుడ్స్ కార్యక్రమంలో భాగంగా రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు, వార్డులు, గ్రామ పంచాయతీల సమన్వయంతో పర్యావరణహిత విధానాలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో పచ్చదనం పెంపొందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ కె. శ్రీనివాసులు రెడ్డి, మున్సిపల్ కమిషనర్ శ్రీధర్, ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల సూపరింటెండెంట్ సురేష్, కూటమి నాయకులు,ప్రభుత్వ అధికారులు, పోలీస్ అధికారులు, మున్సిపాలిటీ, మెప్మా సిబ్బంది, సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ జిల్లా సభ్యులు గుడ్ హెల్ప్ రమేష్ బాబు, శానిటరీ సెక్రటరీలు, స్థానిక ప్రజలు, యువత, తదితరులు పాల్గొన్నారు.


ప్రకాశం


మార్కాపురం


బాపట్ల

షణ్ముఖ
వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
20.09.26 ఆదివారం

వచ్చే ఎన్నికలలో ఆలోచనతో పని చేద్దాం విజయాన్ని సాధిద్దాం

చక్రవడ్డీతో సహా వసూలు చేస్తాం
మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, సెప్టెంబర్ 19)

వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో ఆవేశంతో కాకుండా...ఆలోచనతో పనిచేసి విజయం సాధిద్దామని మార్కాపురం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు వైసిపి నాయకులు, కార్యకర్తలకు విజ్ఞప్తి చేశారు. త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలోని వైసిపి నాయకులు, కార్యకర్తలతో సమావేశాన్ని శనివారం స్థానిక జవహర్ నగర్ కాలనీలో గల వైసీపీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశానికి వైసీపీ పట్టణ అధ్యక్షుడు షేక్ సలీం అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా అన్నా వెంకట రాంబాబు పాల్గొని మాట్లాడారు. వచ్చే ఎన్నికల్లో అధికార పార్టీ నేతలు అడ్డగోలుగా వ్యవహరించి ఎన్నికల్లో గెలుపొందాలని చూస్తోందని, దీన్ని నివారించేందుకు వైసిపి కార్యకర్తలు, నాయకులు గట్టిగా పని చేయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. మున్సిపల్ చైర్మన్ పదవికి నేరుగా ఎన్నికలు జరగబోతున్నాయని, వార్డుల్లోనూ కౌన్సిలర్లను ఎన్నుకోవాల్సి ఉందన్నారు. చైర్మన్ అభ్యర్థితో పాటు కౌన్సిలర్ అభ్యర్థులను కూడా గెలిపించుకునేందుకు విశ్వ ప్రయత్నం చేయాలన్నారు. కూటమి పార్టీలో కొందరు నేతలు ఎగిరెగిరి పడుతున్నారని, వచ్చేది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమేనని, అలాంటి వారి పై చక్రవడ్డీతో సహా చర్యలు తీసుకోక తప్పదని హెచ్చరించారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు కష్టపడి పని చేయాలని విజ్ఞప్తి చేశారు. తాను అండగా ▶4లో

చట్టాలపై అవగాహనతోనే గిరిజనులకు, బలహీన వర్గాలకు పూర్తి న్యాయం

జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత
సమాజంలో అత్యంత వెనుకబడిన గిరిజనులకు చట్టాల పై అవగాహన అత్యంత ఆవశ్యకం
దోర్నాలలో ఘనంగా 'నాల్సా' నూతన మోడ్యూల్ న్యాయ అవగాహన సదస్సు
గిరిజనుల హక్కుల పరిరక్షణ, వయోవృద్ధుల రక్షణపై విస్తృత అవగాహన
హాజరైన ఒంగోలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎ సత్యానంద్, మార్కాపురం 6వ అదనపు జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి వి భవాని

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, మార్కాపురం, సెప్టెంబర్ 19)

గిరిజన ప్రాంత ప్రజలు, సమాజంలోని బలహీన వర్గాలు తమ రాజ్యాంగ, చట్టబద్ధమైన హక్కుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరికీ చట్టపరమైన రక్షణ, ఉచిత న్యాయ సేవలు అందడమే లక్ష్యంగా యంత్రాంగం పనిచేస్తోందని మార్కాపురం జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత పేర్కొన్నారు. శనివారం దోర్నాల మండలంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఒంగోలు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, మార్కాపురం మండల న్యాయ సేవాధికార కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో 'నాల్సా' నూతన మోడ్యూల్ న్యాయ అవగాహన, ఉచిత సేవా శిబిరం ఘనంగా నిర్వహించారు. మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్‌పర్సన్, మార్కాపురం 6వ అదనపు జిల్లా, సెషన్స్ న్యాయమూర్తి వి భవాని అధ్యక్షతన జరిగిన ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత ప్రసంగిస్తూ మన జిల్లాలో ఇటువంటి సమగ్ర న్యాయ అవగాహన సదస్సును ఏర్పాటు చేయడం అభినందనీయమని వ్యాఖ్యానించారు. గిరిజనులు అత్యంత సున్నితమైన, దట్టమైన మరియు దూర ప్రాంతాల్లో నివసిస్తున్నందున, వారికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, చట్టపరమైన రక్షణలు పూర్తిస్థాయిలో చేరాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామాల్లో చిన్న, చిన్న గొడవలు కూడా తీవ్రరూపం దాల్చి ఎఫ్ఐఆర్, తీవ్రమైన సెక్షన్లు, బెయిల్ లభించని పరిస్థితికి దారితీస్తుంటాయని, కాబట్టి ఏ చట్టం ఎలాంటి అవకాశాలు కల్పిస్తుంది, చట్ట ఉల్లంఘన వల్ల కలిగే నష్టాలేమిటో ప్రజలు తెలుసుకోవాలన్నారు. చట్టాల పై అవగాహనతో పాటు పౌర బాధ్యతలను గుర్తుంచుకోవడం ప్రధానమని స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతాల్లో సాధారణ అక్షరాస్యతతో పాటు 'లీగల్ లిటరసీ' (న్యాయ విజ్ఞానం) పెంపొందించడం చాలా ముఖ్యమని, అప్పుడే వారు తమకు జరిగే అన్యాయాలపై ధైర్యంగా పోరాడగలరని చెప్పారు. ప్రమాదాల భారిన పడిన బాధితులకు, ఇన్సూరెన్స్ హక్కులు, మహిళలు, పిల్లల రక్షణ చట్టాలు, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ నిరోధక చట్టం వంటి అనేక అంశాలపై నాల్సా ద్వారా లీగల్ ఎయిడ్ మరియు పారా లీగల్ వాలంటీర్లు అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని కోరారు.

చట్టం ముందు అందరూ సమానులే

గౌరవ ప్రధాన జిల్లా న్యాయమూర్తి ఎ సత్యానంద్

ఒంగోలు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, డిఎల్ఎస్ఎ చైర్‌పర్సన్ ఎ సత్యానంద్ సభను ఉద్దేశించి మాట్లాడుతూ రాజ్యాంగం ప్రకారం చట్టం ముందు అందరూ సమానులేనని తెలిపారు. ఆర్థిక స్తోమత లేక ఏ ఒక్కరినీ న్యాయానికి దూరం చేయకూడదనే ఉద్దేశంతోనే న్యాయ సేవాధికార సంస్థల ద్వారా ఉచిత న్యాయవాది సేవలు, న్యాయ సహాయం ఉచితంగా అందజేస్తున్నామని వివరించారు. దేశంలో ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అందించడానికి అత్యున్నతమైన వ్యవస్థలు పనిచేస్తున్నాయని, సుప్రీంకోర్టు పరిధిలో జాతీయ న్యాయ సేవల ప్రాధికార సంస్థ, రాష్ట్రాల స్థాయిలో స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, ప్రతి జిల్లా కోర్టు హెడ్‌క్వార్టర్స్‌లో జిల్లా న్యాయ సేవల ప్రాధికార సంస్థ అందుబాటులో ఉంటాయని తెలిపారు. జిల్లా ప్రాధికార సంస్థకు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి చైర్మన్‌గా, మండల న్యాయ సేవల కమిటీకి మండల సీనియర్ మోస్ట్ న్యాయమూర్తి చైర్మన్‌గా ఉంటారని వివరించారు. ప్రజలకు ఎటువంటి కష్టం వచ్చినా లేదా న్యాయపరమైన సలహాలు, సూచనలు అవసరమైనా ఈ సంస్థలు ఉచితంగా న్యాయ సహాయం, ఉచిత లాయర్ సేవలను అందిస్తాయని పేర్కొన్నారు. బాధితులు స్వయంగా దరఖాస్తు రాసుకోలేకపోతే అక్కడ ఉన్న సిబ్బందే స్వయంగా అర్జీలు రాసి పరిశీలిస్తారని చెప్పారు. న్యాయస్థానాలలో కేసుల భారం పెరుగుతున్న దృష్ట్యా, కోర్టుల చుట్టూ తిరగకుండా ముందస్తు వివాద పరిష్కార (ప్రీ-లిటిగేషన్) మార్గాలను ఎంచుకోవడం శ్రేయస్కరమని తెలియజేశారు. లోక్ అదాలత్ ద్వారా సివిల్ కేసులు, రాజీపడదగిన క్రిమినల్ కేసులను పరస్పర అంగీకారంతో వేగంగా పరిష్కరించుకోవచ్చని, వీటికి అపీలు కూడా ఉండదని వివరించారు. మధ్యవర్తిత్వం (మీడియేషన్) ద్వారా కూడా వివాదాలను సమగ్రంగా పరిష్కరించుకునే అవకాశం ఉందన్నారు. రోజు రోజుకూ పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి వాహనదారులు ఎల్లప్పుడూ జాగ్రత్త వహించాలని, ముఖ్యంగా 18 ఏళ్ల లోపు పిల్లలకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని, లైసెన్స్ లేకుండా నడిపి ప్రమాదం చేస్తే ఇన్సూరెన్స్ కంపెనీలు పరిహారం చెల్లించవు కాబట్టి సరైన డ్రైవింగ్ లైసెన్స్, చెల్లుబాటు అయ్యే ఇన్సూరెన్స్ ఉంచుకోవడమే కాకుండా, చిన్నపిల్లలకు వాహనాలు ఇవ్వకుండా తల్లిదండ్రులు బాధ్యతగా వ్యవహరించాలని వ్యాఖ్యానించారు. మార్కాపురం 6వ అదనపు జిల్లా, ▶4లో



అంబరాన్నంటిన వైసీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి తాతా సత్యం జన్మదిన వేడుకలు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 19)



వైసీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి తాతా సత్యం జన్మదిన వేడుకలు పొదిలిలోని ఆయన నివాసం వద్ద శనివారం అంబరాన్నంటాయి. మునుపెన్నడూ లేని విధంగా వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆయన నివాసానికి చేరుకుని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కేక్‌ను ఆయన కట్ చేసి అందరికీ స్వయంగా తినిపించారు. తొలి సారిగా తాతా సత్యం జన్మదిన వేడుకలను నాయకులు, కార్యకర్తలు కలిసి పెద్ద ఎత్తున నిర్వహించారు. బాణా సంచా, టపాసులు కాల్చి పెద్ద ఎత్తున వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు ప్రతి ఒక్కరూ తాతా సత్యంకు కేక్ తినిపించి ప్రత్యేకంగా ▶4లో



మంచినీటి బావిలో మహిళ మృతి

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 19)

ప్రకాశం జిల్లా పెళ్లూరు సమీపంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. వాసుపల్లిపాడు మంచినీటి బావిలో ఓ మహిళ మృతదేహం లభ్యం కావడంతో డయల్ 100 ద్వారా సమాచారం అందుకున్నమని ఒంగోలు తాలూకా పోలీస్, సబ్ ఇన్స్‌పెక్టర్ మహ్మద్ ఫిరోజ్ తెలిపారు. ఈ ఘటన పై ఆయన మీడియాతో మాట్లాడుతూ సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని వెలికితీశమని, మృతురాలి జయప్రకాష్ కాలనీకి చెందిన బత్తుల భారతిగా గుర్తించామని ఎస్ఐ తెలిపారు. ఆమె వయసు సుమారు 43 ఏళ్లు ఉంటుందని, పోలీసుల ప్రాథమిక విచారణలో పలు విషాదకరమైన విషయాలు వెలుగు చూశాయని, భారతికి తల్లిదండ్రులు




వరల్డ్ రికార్డ్స్ లోకి ఒంగోలు

తడి, పొడి చెత్తల నిర్వహణలో 80 వేలకు పైగా కుటుంబాల భాగస్వామ్యం
కమిషనరుకు ప్రశంసాపత్రం అందించిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధి

(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టెంబర్ 19)

అద్భుతం ఆవిష్కృతమైంది. చారిత్రక నగరమైన ఒంగోలు విశిష్టత విశ్వఖ్యాతి గడించింది. వ్యర్థాల నిర్వహణలో ఒంగోలు ప్రజల ఆసక్తిని చూసి 'వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్' సైతం మురిసిపోయింది. ఔను...! శనివారం ఒంగోలు నగరవ్యాప్తంగా మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన తడి చెత్త, పొడి చెత్త ' మెగా సెగ్రిగేషన్ డ్రైవ్ ' తో ఈ రికార్డు సొంతమైంది. నగర పరిధిలోని 80 వేలకు పైగా కుటుంబాలు ఉత్సాహంగా తమ బాధ్యత నిర్వహించడంతో డబ్ల్యూ.బి.ఆర్. ప్రశంసా పత్రాన్ని అందించింది. ఒంగోలు మున్సిపాలిటీ ఏర్పడి 150 ఏళ్లు అవుతున్న సందర్భంగా వివిధ అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి అధికార యంత్రాంగం చేపట్టిన 'మెగా సెగ్రిగేషన్ డ్రైవ్' విజయవంతమైంది. డబ్ల్యూ.బి.ఆర్ జాయింట్ సెక్రటరీ డాక్టర్ ఉల్లాజీ ఎలియాజర్ ప్రత్యక్ష పరిశీలనలో





శనివారం ఉదయం నగరవ్యాప్తంగా మున్సిపల్ అధికారులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్ స్పెషల్ ఆఫీసర్, జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, ఒంగోలు, సంతనూతలపాడు ఎమ్మెల్యేలు దామచర్ల జనార్ధనరావు, బి ఎన్ విజయ్ కుమార్ పాల్గొని తడి, పొడి వ్యర్థాలను చేయటం పై ప్రజలకు మరింత అవగాహన కల్పించారు. డిఎంహెచ్ఓ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈవో చిరంజీవి, డిపిఓ అనుపమ, మెప్మా పీడీ నారాయణ, పశు సంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ రవికుమార్ కూడా నగరంలోని ఐదు శానిటేషన్ డివిజనులకు స్పెషల్ ఆఫీసర్లుగా వ్యవహరించి ఈ ప్రక్రియను పర్యవేక్షించారు. అనంతరం, భారీ ఎత్తున ఈ కార్యక్రమాన్ని నిర్వహించడంతో ఎన్టీఆర్ కళాక్షేత్రంలో ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మున్సిపల్ యంత్రాంగాన్ని డబ్ల్యూ.బి.ఆర్. ప్రతినిధి అభినందించారు. కమిషనర్ మెడలో గోల్డ్ మెడల్ వేసి ప్రశంసాపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశుభ్రతతోనే గౌరవం వస్తుందన్నారు. ఈ వాస్తవాన్ని ఎరిగి ఒంగోలు ప్రజలు ముందుకు రావడంపై సంతోషం వ్యక్తం చేశారు. ప్రజల భాగస్వామ్యం, సమన్వయంతో సిబ్బంది విధులు, ప్రజా ప్రతినిధుల సహకారంతోనే ఒంగోలుకు ఈ గుర్తింపు లభించిందన్నారు. వ్యర్థాలను వేరు చేయడంతో పాటు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి దిశా నిర్దేశం మేరకు సర్క్యులర్ ఎకానమీపై దృష్టి సారించినట్లు చెప్పారు. నగర ప్రజలకు ప్రయోజనకరంగా, మున్సిపాలిటీకి ఆదాయం సమకూరేలా మరిన్ని వినూత్న కార్యక్రమాలు చేపడతామన్నారు. ▶4లో

చట్టాలపై అవగాహనతోనే గిరిజనులకు, బలహీన వర్గాలకు పూర్తి న్యాయం

సెషన్స్ న్యాయమూర్తి వి భవాని మాట్లాడుతూ మన దేశంలో కొంత మందిలో చట్టాల పై సరైన అవగాహన లేకపోవడం వల్ల "చట్టం తెలియక తప్పు చేశాను" అని క్షమాపణ కోరితే చట్టపరంగా మినహాయింపు ఉండదని పేర్కొన్నారు. అందుకే ప్రతీ పౌరుడు చట్టాల పట్ల ప్రాథమిక అవగాహన కలిగి ఉండటం అత్యంత ఆవశ్యకమని వ్యాఖ్యానించారు. న్యాయ సేవా సంస్థలు ప్రత్యేక వాహనాలు, అవగాహన సదస్సుల ద్వారా మారుమూల గ్రామాలు మరియు గిరిజన ప్రాంతాలకు వెళ్తూ ప్రజలకు చట్టాలపై చైతన్యం కలిగిస్తున్నాయని తెలిపారు. సమాజంలో హక్కులతో పాటు బాధ్యతలు కూడా సమ ప్రాధాన్యత కలిగి ఉంటాయన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు గాయపడిన వారిని వెంటనే ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించడం పౌరుల ప్రాథమిక బాధ్యతని, ప్రమాద ఘటనను చూసిన సాక్షులు కోర్టుకు వచ్చి సరైన సాక్ష్యం చెబితేనే నేరస్థులకు శిక్ష పడి, సమాజంలో నేరాలు తగ్గుతాయని వెల్లడించారు. గిరిజనుల భూమి, అటవీ హక్కులు, సాంస్కృతిక హక్కుల రక్షణ, చట్టపరమైన సాయం అందించడం. సీనియర్ సిటిజన్లకు రక్షణ, వారి సంక్షేమం, గౌరవప్రదమైన జీవన హక్కు పై అవగాహన. కార్యక్రమంలో భాగంగా వివిధ ప్రభుత్వ శాఖలు (అటవీ, రెవెన్యూ, ఐటీడీఏ, వైద్య, విద్యా, పోలీసు, స్త్రీ శిశు సంక్షేమం, వ్యవసాయ శాఖ మొదలైనవి) ఏర్పాటు చేసిన స్టాల్లను అధికారులు, న్యాయమూర్తులు సందర్శించారు. విద్యార్థులు, గిరిజన కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. ఈ కార్యక్రమంలో మార్కాపురం జిల్లా అదనపు జడ్జి ఎం బాలాజీ నాయక్, డిఎస్పీ యు నాగరాజు, జిల్లా రెవెన్యూ అధికారి ఎం వెంకట శివరామిరెడ్డి, అదనపు సివిల్ జడ్జి రామకృష్ణ, సీనియర్ సివిల్ జడ్జి బి దేవేంద్ర రెడ్డి, స్థానిక ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గిరిజన సంఘాల ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు, ప్రజలు పాల్గొన్నారు.







వచ్చే ఎన్నికలలో ఆలోచనతో పని చేద్దాం





నిలబడతానని భరోసా ఇచ్చారు. వైయస్ జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. రెండేళ్ల కూటమి పాలనలో అటకెక్కిన సంక్షేమాన్ని, ఆగిన అభివృద్ధిని ప్రజలకు తెలియజేయాలన్నారు. మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కౌన్సిలర్ స్థానాలు ఓసి, బీసీ, ఎస్సీ, ఎస్ టి క్యాటగిరిలలో ఏ వర్గానికి అవకాశం వచ్చినా ఆ వర్గం నుండి వైసీపీ నుండి బలమైన అభ్యర్థిని ఎంపిక చేయాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందనేది గ్రహించాలన్నారు. ముందుగా జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించే దిశగా ఇప్పటినుండే అడుగులు వేయాలన్నారు. ఈ నెల 23వ తేదీ నుండి ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు అర్థమయ్యేలా వివరించాలన్నారు. పెరిగిన నిత్యవసర ధరలను కూడా ప్రజలకు వివరించాలన్నారు. వెలిగొండ ప్రాజెక్టు విషయంలో అంతా చేసినట్లు టిడిపి చెప్పుకుంటుందని, అందులో మెజారిటీ భాగం వైఎస్ కుటుంబానిదే ననేది ప్రజలకు వివరించాలన్నారు. మార్కాపురం జిల్లా చేసినా కలెక్టర్ కార్యాలయం మార్కాపురం పట్టణానికి ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. జిల్లా ప్రజానీకానికి కలెక్టర్ కార్యాలయం అందుబాటులో లేదన్నారు. కీలకమైన కార్యాలయం ప్రజలకు అందుబాటులో లేని కారణంగా సకాలంలో కూడా అధికారులు చర్యలు తీసుకోవడంలో జాప్యం జరుగుతుందన్నారు. ఏది ఏమైనా వచ్చే ఎన్నికలే పనిగా పెట్టుకుని మన అభ్యర్థులను గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ ఐక్యమత్యంతో గెలిపించుకోవాలన్నారు. ఈ సమావేశంలో వైసిపి పట్టణ అధ్యక్షుడు షేక్ సలీం, వైసీపీ రాష్ట్ర కార్యదర్శి వెన్నా హనుమారెడ్డి, ఏఎంసి మాజీ చైర్మన్ గొలమారి శ్రీనివాస్ రెడ్డి, బట్టగిరి తిరుపతిరెడ్డి, డాక్టర్ మక్బూల్ బాషా, గోలమారి సత్యనారాయణరెడ్డి, కుమ్మరి శ్రీను, సిరాజ్, సయ్యద్ గౌస్ మొహిద్దిన్, చదలవాడ రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

అంబరాన్నంటిన వైసీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి తాతా సత్యం జన్మదిన వేడుకలు







జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అందుబాటులో లేని నాయకులు, కార్యకర్తలు కొంత మంది ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పొదిలి నగర పంచాయతీ వైసీపీ అధ్యక్షులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, ఆర్యవైశ్య నాయకులు యక్కలి శేషగిరిరావు, మంచికంటి సుధీర్, దివ్వెల మురళీ, నారాయణ, రవ్వా శ్రీనివాసులు, ముల్లా షాహీద్, బ్రహ్మారెడ్డి, ముల్లా జిందాబాష, ముల్లా మన్సూర్, తదితరులు పాల్గొని ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

వరల్డ్ రికార్డ్స్ లోకి ఒంగోలు



ఒంగోల్.... వన్ గోల్ : ఎంపీ

ఎంపీ మాట్లాడుతూ తమ పరిసరాలను పరిశుభ్రంగా పెట్టుకోవాలనే 'వన్ గోల్' తో ముందుకు రావడంతో 'ఒంగోల్' కు వరల్డ్ రికార్డ్ వచ్చిందన్నారు. భాగస్వాములకు, సమన్వయకర్తలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

సమిష్టి కృషితో సత్ఫలితం : ఎమ్మెల్యే

ప్రజలు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా సమన్వయంతో పనిచేయటం ద్వారా ఒంగోలుకు ఈ ఘనత దక్కిందన్నారు. పారిశుద్ధ్యం ఆవశ్యకత, వ్యర్థాల నిర్వహణపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించామన్నారు. ప్రతి ఇంటికీ రెండు చెత్త వేసే డబ్బాలను త్వరలో పంపిణీ చేస్తామని చెప్పారు. ఈ ' మెగా సెగ్రిగేషన్ డ్రైవ్ ' లో భాగస్వాములైన ప్రజలకు డివిజన్ల వారీగా లక్కీ డ్రా ద్వారా గోల్డ్ కాయిన్ ఇస్తామన్నారు. ఈ నెల 28, 29, 30 తేదీలలో జరిగే 150 ఏళ్ల వేడుకలలో ఈ డ్రా తీస్తామని ప్రకటించారు. ఈ నెల 30వ తేదీన ఒంగోలు గిత్తల ప్రదర్శన ఏర్పాటు చేసామన్నారు. ఒంగోలు నగర సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. రెండేళ్లలో మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. డ్రైనేజీలు, రోడ్ల విస్తరణ – నిర్మాణం పై గత రెండేళ్ల నుంచి దృష్టి సారించామన్నారు. ప్రజలందరూ కూడా ఈ అభివృద్ధి కార్యక్రమాలలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు ఎమ్మెల్యే విజయ్ కుమార్, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ షేక్ రియాజ్, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ కామేపల్లి సీతారామయ్య, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్



ముప్పవరపు సుచిత్ర, మాజీ మేయర్ గంగాడ సుజాత, కమిషనర్ వెంకట కృష్ణయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఒంగోలు గిత్తల ప్రదర్శనకు సంబంధించిన బ్రోచర్ ను ఈ కార్యక్రమంలో ఆవిష్కరించారు.



మంచినీటి బావిలో మహిళ మృతి

లేకపోవడం, భర్తతో విభేదాల కారణంగా ఆమె గత నాలుగైదేళ్లుగా ఒంటరిగానే ఉంటోందని, మానసిక స్థితి సరిగా లేకపోవడంతో గత కొన్ని రోజులుగా తుఫాన్ నగర్, చెరుకుపాలెం పరిసరాల్లోని పాడుబడిన భవనాల్లో తలదాచుకుంటూ, స్థానికులను అడిగి భోజనం చేస్తూ జీవిస్తోందని ఆయన తెలిపారు. మానసిక పరిస్థితి బాగోలేని కారణంతోనే ఆమె బావి దగ్గర చెప్పులు వదిలేసి, అందులో దూకి ఆత్మహత్య చేసుకున్నట్లు మహ్మద్ ఫిరోజ్ అన్నారు. మృతురాలి బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు మహ్మద్ ఫిరోజ్ అన్నారు.




వినాయకుని దర్శించుకున్న జిల్లా సెక్రెటరీ సివి నాగేశ్వరరావు కుటుంబ సభ్యులు

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టెంబర్ 19)

వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా శనివారం సాయంత్రం నాలుగు రోడ్ల కోడలలోని వినాయకుని దర్శించుకున్న కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సివి నాగేశ్వరరావు సతీమణిదేవి వారు స్వామివారిని దర్శించుకున్నారు. వారికి ఉత్సవ కమిటీ సభ్యులు, కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం గౌరవ అధ్యక్షులు కేవీ సుబ్బారావు, జిల్లా ఉపాధ్యక్షులు వైభవ్ ప్రసాద్, పలువురు కమిటీ సభ్యులు స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువతో సత్కరించి స్వామివారి ప్రసాదాలను అందజేశారు. అనంతరం సీవీ నాగేశ్వరావు మాట్లాడుతూ జిల్లా ప్రజలందరికీ కూడా ఆ వినాయకుని ఆశీస్సులతో సుఖసంతోషాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.

ప్రజా దర్బార్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల





(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టెంబర్ 19)

పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశానుసారం గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని శనివారం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గ, పట్టణ ప్రజలు తమ సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యేకి తెలిపారు. అందులో కొన్ని సమస్యలను అధికారులతో మాట్లాడి వెంటనే పరిష్కరించగా, మిగిలిన సమస్యలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దూర ప్రాంతాల వారిని ఉద్దేశించి వారి వద్దకే అధికారులు వచ్చి సమస్యలు తెలుసుకొని పరిష్కరించేలా కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి పేద ప్రజలకు అన్ని విధాలుగా సహకారం అందించేందుకు కట్టుబడి ఉన్నారన్నారు. "ప్రజల వద్దకే పాలన" అనే ఉద్దేశంతో నియోజకవర్గ స్థాయిలో ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. అభివృద్ధి, ప్రజా సంక్షేమంలో కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ ముందుంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొని అర్జీలు అందించారు.

కంభంలో 9వ జాతీయ పోషణ్ మాసం ప్రారంభం



(షణ్ముఖ వెలుగు, కంభం, సెప్టెంబర్ 19)

భారత ప్రభుత్వ మహిళా, శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో 9వ జాతీయ పోషణ్ మాసం కార్యక్రమాలు దేశవ్యాప్తంగా సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా కంభం ఏబీఎం పాలెం కోడ్ 73 అంగన్‌వాడీ కేంద్రంలో "మన అంగన్‌వాడీ–మన బాధ్యత" కార్యక్రమాన్ని నిర్వహించారు. బేస్తవారిపేట సెక్టార్ సీడీపీఓ నేతృత్వంలో, సూపర్‌వైజర్ గాలెమ్మ ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. ఈ ఏడాది దేశంలోని 14 లక్షల అంగన్‌వాడీ కేంద్రాలను పోషణ, ఆరోగ్యం, బాల్య విద్యకు కేంద్ర బిందువులుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా కార్యక్రమాలు చేపడుతున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల అభివృద్ధిలో ప్రభుత్వం ఒక్కటే కాకుండా గ్రామ ప్రజలందరూ భాగస్వాములు కావాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త జస్వంతి, చిన్నారులు, తల్లులు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌కు అంతరాయం

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 19)

ఆదివారం 33/11కేవీ మన్నేటికోట సబ్ స్టేషన్‌లోని 11కేవీ మన్నేటికోట టౌన్ ఫీడర్ మరమ్మతుల, ఆర్‌డిఎస్ఎస్ వర్క్ నిమిత్తంగా మన్నేటికోట కొత్తూరు, మన్నేటికోట పాతూరు, దాని పరిసర గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 5గంటల వరకు నిలిపివేయబడుతుందని విద్యుత్‌శాఖ డిఈఈ ఓ ప్రకటనలో తెలిపారు. కావున వినియోగదారులు ఈ అంతరాయానికి సహకరించాలని కోరారు.

150 సంవత్సరాల ఒంగోలు మున్సిపాలిటి ఘన చరిత్ర

అందరికి తెలియజేయడానికి అనేక కార్యక్రమాలు చేపట్టాం
జిల్లా కలెక్టర్ పి రాజా బాబు
ఒంగోలు-మన గౌరవం నినాదంతో పలు కార్యక్రమాలు
ఈ నెల 28, 29, 30 తేదీల్లో నిర్వహించనున్న కార్యక్రమాలలో ప్రజలందరూ పాల్గొనాలి
ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి
మెగా సేగ్రేగేషన్ డ్రైవ్‌లో ప్రజల్లో అవగాహన పెరిగింది
ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టంబర్ 19)

ఈ నెల 30వ తేదీతో ఒంగోలు మున్సిపాల్టీ ఏర్పడి 150 సంవత్సరాలు పూర్తవుతున్న నేపధ్యంలో ఆ ఘన చరిత్ర అందరికి తెలియ జేసేలా అనేక కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అన్నారు. శనివారం స్థానిక కబాడీపాలెం వద్ద ఏర్పాటు చేసిన మెగా సేగ్రిగేషన్ డ్రైవ్‌లో ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావుతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లడుతూ పట్టణంలోని సుమారు 81,000 గృహాలకు తడి చెత్త, పొడి చెత్త వేరు చేసే బ్యాగులు అందచేయడం జరిగిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే పిలుపు మేరకు కుటుంబ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా ఉందన్నారు. అందరికి ఈ మెగా డ్రైవ్‌తో తడి చెత్త, పొడి చెత్త వేరు చేసే విధానం తెలిసిందన్నారు. ఒంగోలు- మన గౌరవం నినాదంతో పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ ఒంగోలు మున్సిపాలిటి ఏర్పాటై 150 సంవత్సరాలు కానున్న నేపధ్యంలో ఎమ్మెల్యే, జల్లా కలెక్టర్ చొరవతో ఒక పండుగలా జరపాలని నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషదాయకమని కొనియాడారు. సేగ్రేగేషన్ డ్రైవ్ అనేది ఒక విశిష్టమైన కార్యక్రమం అని అన్నారు. తడి, పొడి చెత్త వేరు చయడం ప్రయాసతో కూడిన పని అని, దానిని సులభతరం చేశారన్నారు. చెత్త నుండి విద్యుత్ సృష్టించడం జరుగుతోందని, ఈ కార్యక్రమంలో మహిళల సహకారం చాలా బాగుందన్నారు. ఈ నెల 28, 29, 30 తేదీలలో పలు కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమాలలో ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు.

ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాడుతూ ఒంగోలు మున్సిపాలిటి ఏర్పడి 150 సంవత్సాలు పూర్తవుతున్న నేపధ్యంలో గత మూడు నెలల నుండి పలు కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అందులో బాగంగా వివిధ ప్రాంతాలలో సుమారు నూటా యాభై మెడికల్ క్యాంపులు నిర్వహించి ఉచిత వైద్య సేవలు అందించడంతో పాటు ఉచితంగా మందులు అందించడం జరిగిందన్నారు. 81టటట వేల తడి , పొడి చెత్త వేరు చెసే బ్యాగులు అందించడం జరిగిందన్నారు. ఇంకా చాలా మంది కాలువలలో చెత్త వేస్తున్నారని, ఇప్పుడు వేరు చేసే విధంగా అవగాహన పెరిగిందన్నారు. ఈ నెల 27 వ తేదిన సుమారు మూడు వేల మందితో ర్యాలీ నిర్వహించడం జరుగుతున్నారు. అలాగే ముప్పైవ తేదిన బారీగా ఒంగోలు గిత్తల ప్రదర్శన ఉంటుందన్నారు. ఈ కార్యక్రమాలకు ప్రాముఖులు హాజరు కానున్నారన్నారు. ఈ కార్యక్రమ నిర్వహణలో జిల్లా కలెక్టర్, ఎంపి సహకారం గొప్పదన్నారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ కమీషనర్ కృష్ణయ్య, యమహెచ్ఓ వైష్ణవి, పలువురు రాజకీయ నాయకులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్, ఎంపి, ఎమ్మెల్యేలు గానుగపాలెం, ఆంధ్రకేసరి నగర్, గాంధీ నగర్, కొత్త మామిడిపాలెం, డంపింగ్ యార్డ్ వద్ద సేగ్రిగేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.









రూ.55 లక్షల డీఎంఎఫ్ నిధులతో మైదుకూరు మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు శ్రీకారం

పలు ప్రాంతాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు శంకుస్థాపన
నూతన సీసీ రోడ్డుకు ప్రారంభోత్సవం





(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, సెప్టంబర్ 19)

మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలో రూ.55 లక్షల డీఎంఎఫ్ నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులను మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రారంభించారు. పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని నంద్యాల రోడ్డులో పోతురాజు స్వామి గుడి సమీపంలో రూ.10 లక్షల డీఎంఎఫ్ నిధులతో చేపట్టనున్న సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ శంకుస్థాపన చేశారు. అనంతరం మైదుకూరు మున్సిపాలిటీ 22వ వార్డు, బద్వేల్ రోడ్డులోని వీవీఆర్ కాలనీలో (టీడీపీ పార్టీ కార్యాలయం ఎదురుగా) రూ.30 లక్షల డీఎంఎఫ్ నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అదే విధంగా మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని బద్వేల్ రోడ్డులో గడ్డంవారిపల్లె వద్ద రూ.15 లక్షల డీఎంఎఫ్ నిధులతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మైదుకూరు పట్టణంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను దశలవారీగా అభివృద్ధి చేస్తామని తెలిపారు. రహదారులు, డ్రైనేజీ వ్యవస్థల మెరుగుదలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి, అందుబాటులో ఉన్న నిధులను సద్వినియోగం చేస్తూ అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ అధికారులు, సంబంధిత ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

పోతవరం సమస్యలు పరిష్కరించిన ఎమ్మెల్యే కందుల
దగ్గరుండి పరిష్కరించిన కమిషనర్ రామ్మోహన్‌రావు





(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టంబర్ 19)

మండలంలోని పోతవరం గ్రామంలో శుక్రవారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పర్యటన సందర్భంగా పలు సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడం జరిగింది. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్‌రావుతో మాట్లాడి పోతవరంలో శానిటేషన్, త్రాగునీరు, వీధిలైట్లు వంటి సమస్యలు వెంటనే పరిష్కరించాలని తెలపడంతో శనివారం ఉదయాన్నే మున్సిపల్ కమిషనర్ ఆ ప్రాంత నాయకులతో కలిసి భారీగా మున్సిపల్ సిబ్బంది మోహరించి శానిటేషన్, త్రాగునీరు, వీధి దీపాల సమస్యలను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ మారుతీ రావు, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, బత్తిన వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

జగన్ కారణంగానే రీసర్వే చిక్కులు
కూటమి ప్రభుత్వంలో అవన్నీ తొలగిస్తున్నాం
కొల్లగుంటలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ
ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు
స్వర్ణాంధ్ర - స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో మొక్కలు నాటిన ఎమ్మెల్యే




(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టంబర్ 19)

జగన్ కారణంగానే రీసర్వే చిక్కులు ఏర్పడ్డాయని వాటిని కూటమి ప్రభుత్వం తొలగిస్తుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. కందుకూరు మండలంలో 12 పంచాయతీలకు సంబంధించి 5098 మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాలు మంజూరు కాగా అనంతసాగరం (కొల్లగుంట) గ్రామానికి తొలివిడతలో కేటాయించిన 491 పాసుపుస్తకాలను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు శనివారం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేశ్వరరావు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో జగన్ అనాలోచిత నిర్ణయాలవల్ల రీసర్వే మొత్తం తప్పులతడకగా మారిందని విమర్శించారు. అనంతసాగరం గ్రామంలో కూడా 56 ఎకరాల భూమిని గ్రామకంఠం కింద తప్పుగా నమోదు చేశారని అన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో ఇలాంటి చిక్కులు అనేకం ఉన్నాయని, కూటమి ప్రభుత్వం వచ్చాక అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి, ఆ తప్పులను సరిచేస్తున్నామని ఎమ్మెల్యే తెలియజేశారు. కందుకూరు మండలంలోని అన్ని గ్రామాలలో తాగునీటి సమస్య ఉందని, దానిని ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి శాశ్వత పరిష్కారానికి రూ.30 కోట్లు మంజూరు చేయించినట్లు నాగేశ్వరరావు చెప్పారు. టెండర్లు పూర్తయి పనులు జరుగుతున్నాయని, మరో ఐదారు నెలల్లో ఇంటింటికి కుళాయి ద్వారా రామతీర్థం నీటిని అందించబోతున్నామని గ్రామస్తుల హర్షధ్వానాల మధ్య ఎమ్మెల్యే ప్రకటించారు. గ్రామ పరిధిలోని 4/1, 95 సర్వే నెంబర్లలో ఇళ్ల స్థలాలు, ఇతర భూసమస్యలను పరిష్కరించాలని పలువురు గ్రామస్తులు ఎమ్మెల్యేకు విన్నవించారు. జాయింట్ కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి వెంటనే పరిష్కారాన్ని కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గ్రామంలో రెండున్నర ఏళ్లలో రూ.22 లక్షలతో సిసి రోడ్లతో పాటు అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని ఎమ్మెల్యే వివరించారు. గ్రామం నుంచి కనిగిరి రోడ్డు వరకు తారురోడ్డు నిర్మాణానికి రూ.70 లక్షలతో ప్రతిపాదించగా, త్వరలోనే పనులు మొదలవుతాయని చెప్పారు. అంతకు ముందు స్వర్ణాంధ్ర - స్వచ్ఛఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామంలో జరిగిన ర్యాలీలో ఎమ్మెల్యే నాగేశ్వరరావు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు బుస్సారెడ్డి కృష్ణారెడ్డి, ఏఎంసీ చైర్మన్ రాయపాటి సుభాషిని శ్రీనివాసరావు, తహసిల్దార్ మురళి, ఎంపీడీవో రత్నజ్యోతి, గ్రామపార్టీ అధ్యక్షుడు బైరపునేని రమణయ్య, ఏఎంసీ డైరెక్టర్ మాదాల వెంకటేశ్వర్లు, గ్రామ నాయకులు బైరపునేని కోటయ్య, శ్రీకాంత్, బోయపాటి శ్రీను, కంచర్ల మాధవ, గోగినేని వెంకటేశ్వర్లు, పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.





వినాయక మండపంలో ప్రత్యేక పూజల్లో ఎంపీ మాగుంట





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 19)

వినాయక గణపతి నవరాత్రుల సందర్భంగా ఒంగోలు నగరంలోని 27వ డివిజన్ సీతారాంపురంలో పప్పు శ్రీను ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వినాయక స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డికి కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.

సేవా సంకల్ప అభియాన్ పై అవగాహన



(షణ్ముఖ వెలుగు, చిన్నగంజాం, సెప్టంబర్ 19)
చిన్నగంజాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో పెదగంజాం నందు 104 సంచార వాహనం క్యాంపు నందు శనివారం నిర్వహించిన సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నగంజాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పి సాయి శ్రీ చరణ్ పాల్గొని ప్రజారోగ్యం, పరిశుభ్రత, పారిశుద్ధ్యం, ఆరోగ్యకరమైన జీవన విధానంపై ప్రజలకు అవగాహన కల్పించారు. బీచ్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, చెత్తను నిర్దేశిత ప్రదేశాల్లో వేయడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం వంటి అంశాలపై ప్రజలకు సూచనలు చేశారు. అలాగే "సేవా సంకల్ప అభియాన్" గురించి ఆయుష్ డాక్టర్ వై భవాని మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆరోగ్య సేవలను ప్రతి ఒక్కరికీ చేరువ చేయడం, అర్హులైన వారు ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించడం, ప్రజల ఆరోగ్య పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావడం వంటి అంశాలను వివరించారు. "ప్రజల ఆరోగ్యం–ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత" అని పేర్కొంటూ పరిశుభ్రతతో పాటు ఆరోగ్యం పై కూడా ప్రజలు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆమె సూచించారు. సేవా సంకల్ప అభియాన్ ద్వారా ప్రజల్లో పరిశుభ్రత, ఆరోగ్యం, సేవా భావనపై మరింత చైతన్యం తీసుకురావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ ఎన్ మురళి, 104 డిఇఓ పొదిలి రాఘవ, ఎఎన్ఎం సిహెచ్ నాగుల కోటేశ్వరి, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

నీటి ఎద్దడికి శాశ్వత పరిష్కారమే లక్ష్యం

అధికారులతో కీలక సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే ముత్తుముల





(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, సెప్టంబర్ 19)
గిద్దలూరు పట్టణంలో తీవ్రంగా నెలకొన్న నీటి ఎద్దడి సమస్యకు తక్షణ పరిష్కారం చూపేందుకు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్, సంబంధిత అధికారులు, టీడీపీ పట్టణ ప్రముఖులు, నాయకులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. పట్టణంలోని నీటి సరఫరా పరిస్థితి, ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా, ఎండిపోయిన బోర్లు, మరమ్మతులకు గురైన బోర్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. అవసరమైన ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరాను పెంచడంతో పాటు ఎండిపోయిన, మరమ్మతులకు గురైన బోర్లను గుర్తించి సాధ్యమైనంత త్వరగా మరమ్మతులు చేపట్టాలని సూచించారు. ప్రజల నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించడమే ప్రధాన లక్ష్యమని అందుకు కూటమి ప్రభుత్వం ముందు ఉంటుందని ఎమ్మెల్యే అశోక్‌రెడ్డి స్పష్టం చేశారు.

కరెంట్ షాక్ తగిలి వ్యక్తి మృతి



(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టంబర్ 19)
మండలంలోని మూగచింతల గ్రామం నందు గ్రామానికి చెందిన బండారు సుబ్బారావు (52) సుమారు ఉదయం 9 గంటలకు తన పొలానికి నీళ్లు పట్టడానికి వెళ్ళాడు. ఎంత సేపటికి ఇంటికి తిరిగి రాకపోయేసరికి కుటుంబ సభ్యులు పొలం దగ్గరికి వెళ్లి చూడగా పొలం చుట్టూ వేసిన కరెంటు కంచెకు తగిలి కరెంటు షాక్ గురి అయ్యి చనిపోయారు.

పెద్దపట్టపు పాలెంలో స్వచ్ఛ సాగర్ – సురక్షిత సాగర్ స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణాంధ్ర

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 19)
మండలంలోని పెద్దపట్టపుపాలెం గ్రామం నందు శనివారం స్వచ్ఛ సాగర్– సురక్షిత సాగర్, స్వచ్ఛ ఆంధ్ర –స్వర్ణాంధ్ర పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం బీచ్ నందు ఈ కార్యక్రమంలో అన్ని శాఖల సమన్వయంతో అవగాహన సదస్సు ఎంపీడీవో బి సురేష్ అధ్యక్షతన చేపట్టారు. ఈ సందర్భంగా ఎంపీడీవో బి సురేష్ మాట్లాడుతూ వ్యక్తిగత పరిశుభ్రత, వ్యర్థాల నిర్వహణ అనగా తడి–పొడి చెత్త, ప్రమాదకర చెత్తను వేరు చేయడం బిన్, బ్యాగ్‌లను ఉపయోగించడం ద్వారా పరిసరాల పరిశుభ్రత, బీచ్ పరిసరాలను శుభ్రంగా ఉంచటం గురించి అవగాహన కల్పించారు. అలాగే ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ ప్రజలందరి చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం బీచ్ పరిసరాల నందు పేరుకుపోయిన వ్యర్థాలను తొలగించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ డి హిమవంసి, మండల తహసిల్దార్ ఏవి రవిశంకర్, ఎంపీడీవో బి సురేష్, డిప్యూటీ ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాసులు, ఎంఈఓ 2 ఎంవి రమణయ్య, సబ్ మెరైన్ పోలీస్ సిఐ శివన్నారాయణ, స్వర్ణ గ్రామం డిప్యూటీ ఎంపీడీవో జగదీష్, మండల స్థాయి అధికారులు, ఆరోగ్య శాఖ, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు, స్వర్ణ గ్రామ స్థాయి అధికారులు పాల్గొన్నారు.







వైఎస్ఆర్ కడప జిల్లాలో మొబైల్ ఫోరెన్సిక్ యూనిట్ వాహనం ప్రారంభం



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, కడప, సెప్టంబర్ 19)
నేర దర్యాప్తులో శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలను సేకరించేందుకు వైఎస్ఆర్ కడప జిల్లా పోలీస్ శాఖకు కేటాయించిన అత్యాధునిక మొబైల్ ఫోరెన్సిక్ యూనిట్ వాహనాన్ని జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రారంభించారు. ఆంధ్రప్రదేశ్ ఫోరెన్సిక్ సైన్స్ లేబొరేటరీ ద్వారా రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా కేటాయించిన ఈ వాహనానికి ఎస్పీ పూజలు నిర్వహించి జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం వాహనంలోని పరికరాలు, వాటి పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేర స్థలంలో లభించే చిన్న ఆధారం కూడా కేసు విచారణలో అత్యంత కీలకమని తెలిపారు. నిందితులు రక్తపు మరకలు, వేలిముద్రలు తొలగించినప్పటికీ, ఈ వాహనం ద్వారా శాస్త్రీయ పద్ధతిలో ఆధారాలు గుర్తించవచ్చని చెప్పారు. ఇందులో హై–ఇంటెన్సిటీ లైట్లు, రక్త పరీక్ష కిట్లు, డీఎన్ఏ, మాదకద్రవ్యాలు, పేలుడు పదార్థాల స్క్రీనింగ్ కిట్లు, స్టీరియో మైక్రోస్కోప్, డిఎస్ఎల్ఆర్ కెమెరా, ఫోరెన్సిక్ ఇమేజర్, డిజిటల్ దర్యాప్తు సామాగ్రి అందుబాటులో ఉన్నాయని వివరించారు. ఘటనా స్థలంలోనే వేగంగా ఆధారాలు సేకరించి భద్రపరచడం ద్వారా కోర్టులలో నేర నిరూపణ సులువవుతుందని తెలిపారు. జిల్లాకు ఈ వాహనాన్ని మంజూరు చేసిన డీజీపీ హరీష్ కుమార్ గుప్తాకు ఎస్పీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ కె ప్రకాష్ బాబు, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ ఎన్ సుధాకర్, మైదుకూరు డిఎస్పీ జి రాజేంద్ర ప్రసాద్, డిసిఆర్బి సిఐ ఈశ్వర్‌రెడ్డి, ప్రొద్దుటూరు రూరల్ సిఐ నాగభూషణ్, బద్వేలు రూరల్ సిఐ కృష్ణయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.





ఈ నెల 21న మెగా గ్రీవెన్స్ డే ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్యే జూలకంటి



(షణ్ముఖ వెలుగు, మాచర్ల టౌన్, సెప్టంబర్ 19)
ఈ నెల 21వ తేదీ సోమవారం నియోజకవర్గ స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక మెగా గ్రీవెన్స్ ను నిర్వహిస్తున్నట్లు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శనివారం మీడియాకు తెలిపారు. నెహ్రూనగర్ బోటు మీద వివిఎన్ గార్డెన్స్ నందు ఉదయం 10 గంటలకు ఏర్పాటు చేస్తున్న ఈ మెగా గ్రీవెన్స్‌కు జిల్లా కలెక్టర్ కృత్తికా శుక్లా, అన్నీ శాఖల జిల్లా స్థాయి ఉన్నతాధికారులు, నియోజకవర్గ స్థాయి అధికారులు పాల్గొంటారని ఆయన వెల్లడించారు. రెవెన్యూ, ఇతర న్యాయపరమైన సమస్యలపై అర్జీల రూపంలో అందించి, పరిష్కరించుకోవాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. జిల్లా స్థాయి ఉన్నతాధికారులందరూ ఒకే వేదికపై వచ్చి, ప్రజా సమస్యలపై తక్షణ పరిష్కారం చూపే ఈ కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

కరేడు ఆది ఆంధ్ర కాలనీ అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, సెప్టెంబర్ 19)
మండలంలోని కరేడు సెక్టార్ ఆది ఆంధ్ర కాలనీ అంగన్వాడి కేంద్రం నందు సిడిపిఓ డి మాధవి లత ఆదేశాల మేరకు సూపర్వైజర్ ఎం నాగలక్ష్మి ఆధ్వర్యంలో శనివారం పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. సూపర్వైజర్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం మొత్తం 5 థీమ్స్‌గా ఉన్నవి. ప్రతివారం ఒక్కొక్క థీమ్ పైన కార్యక్రమం జరపాలి. అంగన్వాడి కేంద్రంలో తాజాగా వేడిగా భోజనం అనే అంశం పైన, అంగన్వాడీ కేంద్రంలో వారాంతర భోజన క్యాలెండర్, పోషణ విలువలు కలిగి న మునగాకుతో వంటలు, 3 నుండి 6 సంవత్సరాల పిల్లలను కచ్చితంగా అంగన్వాడి కేంద్రాల్లో ఇచ్చే పోషక ఆహార విలువల గురించి ప్రతి ఒక్క తల్లి అవగాహన కలిగి ఉండాలి. అంతేకాకుండా అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీఈ అందుబాటులో ఉండి వారి అభివృద్ధి ఎంతో దోహదపడుతుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిల్లలు, తల్లులు, గర్భవతులు, బాలింతలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

అంగన్వాడి కేంద్రాలలో మెనూ ప్రకారం

పిల్లలకు ఆహారం వేడిగా వండి పెట్టాలి

కొండపి ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ సుశీలదేవి





(షణ్ముఖ వెలుగు, మర్రిపూడి, సెప్టెంబర్ 19)
మండల కేంద్రమైన మర్రిపూడి, కాకర్ల సచివాలయాల్లో శనివారం పోషణ మాసం వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొండేపి ఐసిడిఎస్ సిడిపిఓ సుశీలదేవి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమాలు సెప్టెంబర్ 9వ తేదీ నుండి అక్టోబర్ 8వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా థీమ్ 2 భాగంలో తాజా వేడి భోజనం గురించి ఆమె వివరించారు. మెనూ ప్రకారం అంగన్వాడి స్కూళ్ళలో పిల్లలకి ఆహారం వేడిగా వండి పెట్టడం, ఆహార భద్రత, ఆహార పంపిణీ ఆహార నాణ్యత,గురించి ఆమె వివరించారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సూచనలు ఇచ్చారు. చిరుధాన్యాలు ఆకుకూరలు తాజా కూరగాయలు పిల్లలకు సరైన సమతుల్య ఆహారం అందుతుందని తల్లులకు వివరించారు. పిల్లల ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు తల్లులకు వివరించారు.అధిక శాతం జంక్‌ఫుడ్ కు మగ్గుచూపువద్దని ఇంట్లో వేడిగా తయారు చేసిన ఆహారాన్ని పిల్లలకు పెట్టాలని తల్లులకు సిడిపిఓ సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు కేపీ హైమావతి, ఏ సుధేష్ణ, ఎం కేజియ, ఎం గ్రేసమ్మ, డి ప్రభావతి, జి నరసమ్మ, ఎస్తేరు రాణి, శ్రీలక్ష్మి, రవణమ్మ, కోరికమ్మ, అరుణ, నాగేంద్రమ్మ, సలోమి, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com

ఆదాయపు పన్నుశాఖలో యర్రగొండపాలెం యువకుడి కొలువు

ఆఫీస్ సూపరింటెండెంట్‌గా క్రాంతి చందు ఎంపిక
రోజ్‌గార్ మేళాలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు





(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం, సెప్టెంబర్ 19) యర్రగొండపాలెం పట్టణానికి చెందిన చేదురి క్రాంతి చందు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించి అరుదైన ఘనతను సొంతం చేసుకున్నారు. ఆదాయపు పన్ను శాఖలో ఆఫీస్ సూపరింటెండెంట్‌గా ఎంపికయ్యారు. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రతిష్ఠాత్మక రోజ్‌గార్ మేళా 20వ విడత కార్యక్రమంలో భాగంగా హైదరాబాద్‌లోని దస్పల్లా హోటల్‌లో జరిగిన కార్యక్రమంలో క్రాంతి చందుకు కేంద్ర కేబినెట్ మంత్రి జి. కిషన్‌రెడ్డి చేతుల మీదుగా నియామక ఉత్తర్వులు అందజేశారు. చేదురి ప్రభాకర్‌రావు రెండో కుమారుడైన క్రాంతి చందు తన విజయంపై స్పందిస్తూ తన తండ్రి కష్టం, కుటుంబ సభ్యుల ప్రోత్సాహం, నమ్మకం తనను ముందుకు నడిపించాయని తెలిపారు. వారి నమ్మకాన్ని నిలబెట్టి ఉద్యోగం సాధించడం ద్వారా కుటుంబానికి గర్వకారణంగా నిలిచినందుకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. కష్టపడితే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని క్రాంతి చందు పేర్కొన్నారు. యువత తమ లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం నిరంతరం శ్రమించాలని పిలుపునిచ్చారు. క్రాంతి చందు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించడంపై ఇశ్రాయేలుపేట, యర్రగొండపాలెం వాసులు, బంధుమిత్రులు హర్షం వ్యక్తం చేశారు. ఆయనకు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

ఆర్యవైశ్యులు జిల్లాస్థాయి ఉత్తమ అవార్డు గ్రహీతలుగా రాణించడం గర్వకారణం

ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ
జిల్లా ప్రధాన కార్యదర్శి రాచపూటి వెంకటేశ్వర్లు






(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 19) ఆర్యవైశ్యులు జిల్లా స్థాయి ఉత్తమ అవార్డు గ్రహీతలుగా రాణించడం తమకెంతో గర్వకారణం అని ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచపూటి వెంకటేశ్వర్లు అన్నారు. ఈనెల 5న ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రం మార్కాపురంలో కనిగిరి పీఎంశ్రీ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కలవ విజయలక్ష్మి జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలుగా, గానుగపెంట పాఠశాలలో పనిచేస్తున్న కంచర్ల రామారావు జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడుగా అవార్డు, ప్రశంసా పత్రాలను అందుకున్న నేపథ్యంలో పట్టణంలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ జిల్లా కార్యదర్శి రాచపూటి వెంకటేశ్వర్లు నేతృత్వంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు దేవకి శ్రీనివాసులు, రాచపూటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పట్టణంలోని పీఎంశ్రీ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కె విజయలక్ష్మి విద్యార్థుల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేస్తున్నారని, ఆమె కృషిని అధికారులు గుర్తించి ఉత్తమ ప్రధానోపాధ్యాయురాలుగా ఎంపిక చేయటం చాలా సంతోషదాయకమని ఆయన అన్నారు. వాసవి క్లబ్ సభ్యులు రాచర్ల నరేష్, జి రామ అనిల్, బచ్చు వెంగళరావు గుప్తా, వెలుగురి భాగ్యలక్ష్మి, కనుమర్లపూడి లక్ష్మీ మోహన్, జొన్నలగడ్డ లక్ష్మి, వనమా వెంకటేశ్వరరావు, దేవకి సత్యవతి, కందుకూరి మహాలక్ష్మి, అయితా నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

మార్కాపురం జిల్లా బిజెపి యువ మోర్చా అధ్యక్షుడిగా మల్లెల గోమ్స్ నియామకం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, సెప్టెంబర్ 19) భారతీయ జనతా పార్టీ యువమోర్చా మార్కాపురం జిల్లా అధ్యక్షుడిగా మల్లెల గోమ్స్ నియమిస్తూ బీజేపీ మార్కాపురం జిల్లా అధ్యక్షులు పి వి కృష్ణారావు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మల్లెల గోమ్స్‌ను బీజేపీ జిల్లా అధ్యక్షులు పివి కృష్ణారావుతో పాటు దీజీవీ నాయకులు, పార్టీ కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. యువతను పార్టీ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడంతో పాటు, యువత సమస్యలు, నిరుద్యోగ సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి సారించి పనిచేస్తానని మల్లెల గోమ్స్ తెలిపారు. అనంతరం నాయకులు, కార్యకర్తలతో కలిసి మార్కాపురం జిల్లా కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని యువత ఎదుర్కొంటున్న నిరుద్యోగ సమస్యలు, ఉపాధి అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి, యువతకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ కార్యక్రమాల పై చర్చించారు. యువతకు మరిన్ని ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. యువత సమస్యలను నిరంతరం అధికారుల దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తామని దీజీవీ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మార్కాపురం జిల్లా అధ్యక్షులు పివి కృష్ణారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మండ్ల శివప్రసాద్, బిజెవైఎం నాయకులు జివి రెడ్డి, కమల్ గుప్తా, నాగశేషులు, కాకర్ల, పాల అంకయ్య, కాసయ్య, బొంగెల నవీన్, చందు, గౌరీ శంకర్, సాయి, తదితరులు పాల్గొన్నారు.





అంగన్వాడీ సిబ్బందికి నియామక పత్రాలు అందించిన ఎమ్మెల్యే ఇంటూరి

కేంద్రాల ద్వారా చక్కటి సేవలు అందించాలని సూచన







(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 19) కందుకూరు నియోజకవర్గంలోని పలు అంగన్వాడీ కేంద్రాల్లో ఇద్దరు టీచర్లు, 21 మంది ఆయా పోస్టులకు కొత్తవారిని నియమించగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు వారందరినీ అభినందిస్తూ శనివారం కందుకూరులోని తన కార్యాలయంలో నియామక పత్రాలు అందజేశారు. రాబోయే తరం శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉండేలా గర్భిణీలకు, బాలింతలకు, చిన్నారులకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందించాలని ఎమ్మెల్యే నాగేశ్వరరావు వారికి సూచించారు. అంగన్వాడి కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అక్కడికి వచ్చే పిల్లలను సొంత బిడ్డల్లాగా చూసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమానికి సిడిపివోలు ఉషారాణి, మాధవిలత, పలువురు నాయకులు హాజరయ్యారు.

ఆర్యవైశ్య వర్తక సంఘం వినాయక ఉత్సవాలు జిల్లాకే తలమానికం

కడప డీసీసీ బ్యాంక్ చైర్మన్, టిడిపి ఇన్‌చార్జ్ సూర్యనారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు, బద్వేల్, సెప్టెంబర్ 19) బద్వేల్ ప్రాంతంలో అనేక సంవత్సరాలుగా ఆర్యవైశ్య వర్తక సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించే వినాయక చవితి ఉత్సవాలు కడప జిల్లాకే తలమానికంగా నిలవడం ఎంతో సంతోషకరమని, నియోజకవర్గ ప్రజలందరూ వినాయకుడి ఆశీస్సులతో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్, బద్వేల్ టిడిపి ఇన్‌చార్జ్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆకాంక్షించారు. వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా శనివారం ఉదయం బద్వేల్ పట్టణంలోని ఆర్యవైశ్య వర్తక సంఘం నాలుగు రోడ్ల కూడలిలో ఏర్పాటు చేసిన వినాయకుడిని మంచూరు సూర్యనారాయణ రెడ్డితో పాటు ప్రముఖ కాంట్రాక్టర్ ఆరవ శ్రీనివాసులురెడ్డి, సీనియర్ అడ్వకేట్ పీవీఎన్ ప్రసాద్, స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్ పరిటాల వింగరసుబ్బయ్య, డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్, పలువురు నాయకులు దర్శించుకున్నారు. స్వామివారిని దర్శించుకునేందుకు విచ్చేసిన నాయకులకు ఉత్సవ కమిటీ సభ్యులు కె.వి. సుబ్బారావు, దొంతంశెట్టి జయకుమార్, దర్శి సుమన్, సగల సురేష్ బాబు, పెసల సుబ్రహ్మణ్యం, ముచ్చెర్ల సురేంద్ర, వైభవ్ ప్రసాద్, సముద్రాల సురేష్ ఘనంగా, సాదరంగా ఆహ్వానం పలికారు. స్వామివారి సన్నిధిలో నాయకులు విశేష పూజలు నిర్వహించిన అనంతరం, కమిటీ సభ్యులు వారిని శాలువాలు, పూలమాలలతో సత్కరించి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కడప జిల్లా ఆర్యవైశ్య సంఘం గౌరవ సలహాదారులు తులసి వెంకట శివనారాయణ, తుమ్మలపెంట సురేష్ బాబు, జిల్లా సెక్రెటరీ సి.వి. నాగేశ్వరరావు, ఆడిటర్ కమిటీ చైర్మన్ పత్తి నాగేంద్రప్రసాద్, పబ్లిక్ రిలేషన్ కమిటీ వైస్ చైర్మన్ ప్రత్తి వెంకట నరసింహారావు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ బచ్చు సుధాకర్, భూపాలం రాఘవేంద్ర, బెస్తమల్ల సునీల్ కుమార్, షేక్ జహంగీర్ బాషా, డాక్టర్ ఓబులాపురం రాజశేఖర్, భూపాల్ రెడ్డి, కొత్తపు మునిరెడ్డి, మాచుపల్లి కృష్ణారెడ్డి, సీనియర్ అడ్వకేట్ ముప్వా నరసింహులు, ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ పల్లె సుబ్బారెడ్డి, రమేష్ రెడ్డి, పోలిరెడ్డి, నరసింహారెడ్డి, వడ్లపూటి నాగభూషణం, షేక్ మహబూబ్ బాషా, లకిడి విజయభాస్కర్, కొంకుల రవి, సిమెంట్ షరీఫ్, దర్శి వెంకటసుబ్బయ్య, సూరే వెంకటసుబ్బయ్య, యాదాల పవన్‌తో పాటు పలువురు నాయకులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు, భక్తులు విశేషంగా పాల్గొన్నారు.







టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో

"స్వర్ణాంధ్ర స్వర్ణాంధ్ర" కార్యక్రమం





(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టంబర్ 19)

టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి), కందుకూరులో ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో "స్వచ్ఛ ఆంధ్ర–స్వర్ణాంధ్ర" కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవికుమార్ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. పర్యావరణ పరిరక్షణ, పరిశుభ్రమైన పరిసరాలు, ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ వంటి అంశాలపై విద్యార్థులు, అధ్యాపకులకు అవగాహన కల్పించడం కార్యక్రమం ప్రధాన ఉద్దేశంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ రహిత వాతావరణం అనే అంశాలపై ప్రత్యేకంగా చర్చించారు. పర్యావరణ సమతుల్యతను కాపాడటంలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో ముఖ్యమని వివరించారు. రోజువారీ జీవితంలో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను నివారించడం, వ్యర్థాలను బాధ్యతాయుతంగా నిర్వహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాకుండా సామాజిక బాధ్యత కూడా అని కార్యక్రమంలో వివరించారు. విద్యార్థులు తమ ఇళ్లు, కళాశాల, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. తడి, పొడి వ్యర్థాలను వేరు చేయడం, చెత్తను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా నిర్దేశిత ప్రదేశాల్లోనే వేయడం, పరిసరాల్లో పరిశుభ్రతను పాటించడం వంటి అలవాట్లను ప్రతి ఒక్కరూ జీవితంలో భాగంగా చేసుకోవాలని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవికుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ భవిష్యత్ తరాల సంక్షేమంతో ముడిపడి ఉన్న అంశమని పేర్కొన్నారు. విద్యార్థులు పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన పెంపొందించుకొని, తమ కుటుంబాలు, సమాజంలో కూడా పర్యావరణహితమైన జీవన విధానాన్ని ప్రోత్సహించాలని సూచించారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, పరిశుభ్రమైన పరిసరాలను నిర్వహించడం, ప్రకృతి వనరులను బాధ్యతాయుతంగా వినియోగించడం ద్వారా స్వచ్ఛమైన సమాజ నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని ఆయన పిలుపునిచ్చారు. "స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర" లక్ష్య సాధనలో విద్యార్థుల భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని కార్యక్రమంలో పేర్కొన్నారు. పరిశుభ్రమైన కళాశాల, పరిశుభ్రమైన గ్రామం, పరిశుభ్రమైన పట్టణం, పర్యావరణహితమైన ఆంధ్రప్రదేశ్ నిర్మాణానికి విద్యార్థులు స్వచ్ఛందంగా ముందుకు రావాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతను కేవలం ఒకరోజు కార్యక్రమంగా కాకుండా నిరంతర సామాజిక బాధ్యతగా కొనసాగించాలని కోరారు. అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం రవికుమార్ ఆధ్వర్యంలో అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు "స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర" ప్రతిజ్ఞ చేశారు. పర్యావరణాన్ని పరిరక్షించడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, ఇతరులకు కూడా పరిశుభ్రతపై అవగాహన కల్పించడం వంటి అంశాలపై ప్రతిజ్ఞ చేశారు. పర్యావరణ పరిరక్షణకు సంబంధించి వ్యక్తిగత స్థాయిలో చేపట్టాల్సిన చర్యలను పాటిస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్వి శ్రీహరి, అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పి రాజగోపాల బాబు, ఇంగ్లీష్ లెక్చరర్, ఐక్యూఏసి కోఆర్డినేటర్ కోటపాటి నరేష్ రాజా, ఎన్ఎస్ఎస్ యూనిట్ 1 కోఆర్డినేటర్ డాక్టర్ కె వి పద్మావతి, ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ తిరుపతిస్వామి, ఎకో క్లబ్ కోఆర్డినేటర్ పాల్గొన్నారు.

మండల అగ్రికల్చర్ అడ్వైజర్ కమిటీ బోర్డ్ మాజీ చైర్మన్ వెలుగు వెంకటేశ్వర్లు మృతి



(షణ్ముఖ వెలుగు, తర్లుపాడు, సెప్టంబర్ 19)

మండల కేంద్రమైన తర్లుపాడు గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి పార్టీ సీనియర్ నాయకుడు మాజీ మండల అగ్రికల్చర్ అడ్వైజర్ కమిటీ బోర్డు చైర్మన్ వెలుగు వెంకటేశ్వర్లు(67) కొంత కాలం నుండి పలు వ్యాధులతో బాధపడుతుండే వాడు. సుమారు 20 రోజుల నుండి గుంటూరు లోని ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందారు. దీంతో మృతదేహాన్ని స్వగ్రామమైన తర్లుపాడులోని బీసీకాలనీలో గల ఆయన స్వగృహానికి చేర్చడం జరిగింది. ఈయనకు భార్య, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు కలిగి ఉన్నారు. ఈయన మరణవార్త వినగానే బంధుమిత్రులు శోకసముద్రంలో మునిగిపోయారు. మృతదేహానికి శనివారం సాయంత్రం నాలుగు గంటల సమయంలో అంత్యక్రియలు జరిపారు. ఈ కార్యక్రమంలో వైసిపి, టిడిపి, జనసేన పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, అభిమానులు, శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

అభివృద్ధి పై బహిరంగ చర్చకు సిద్ధం

ద్వారపాకుల శ్రీనివాసరెడ్డి

అభివృద్ధి జరిగింది అంటే అది ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ వల్లనే



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టంబర్ 19)

కులాలు, మతాల పేరుతో ప్రజలను రెచ్చగొట్టి రాజకీయాలు చేయాలనుకుంటే సూర్యుడి పై ఉమ్మివేస్తే అది తిరిగి మన ముఖంపైనే పడినట్లుగా ఉంటుందని కొత్తపట్నం మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు శ్రీనివాసరెడ్డి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు లంకపోతు అంజిరెడ్డిపై టిడిపి నాయకులు ఫైర్ అయ్యారు. ఒంగోలు నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండలం సర్వసభ్య సమావేశంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌పై అంజిరెడ్డి చేసిన వ్యాఖ్యలు సమంజసం కాదన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తూ, అందరినీ కలుపుకొని వెళ్లే మనస్తత్వం కలిగిన దామచర్ల జనార్దన్ పై విమర్శలు చేయడం సరికాదన్నారు. ముందుగా టీడీపీ లో ఓనమాలు నేర్చుకోని టీడీపీ వాళ్ళని తిట్టడం సరికాదు అన్నారు. గత ఐదేళ్లలో అధికారంలో ఉన్న సమయంలో ఒక బ్రిడ్జిని కూడా పూర్తి చేయలేకపోయారని వారు విమర్శించారు. గతంలో ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో దామచర్ల జనార్దన్ చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను, ప్రస్తుతం జరుగుతున్న పనులను పరిశీలించాలని సూచించారు. ఒంగోలు, కొత్తపట్నం మండలాల్లో జరిగిన అభివృద్ధిపై వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో బహిరంగ చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. రాజకీయ పార్టీల మధ్య విమర్శలు సహజమేనని, అయితే వ్యక్తిగతంగా, కులాలు, మతాల మధ్య విభేదాలు సృష్టించేలా వ్యాఖ్యలు చేస్తే ప్రజలు సహించరని హెచ్చరించారు. ఏ పార్టీలో ఉన్నా రెండు వర్గాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయ లబ్ధి పొందాలని ప్రయత్నించే వ్యక్తి లంక పోతు అంజిరెడ్డి రాజకీయాల గురించి మాట్లాడితే ప్రజలు ఎలా విశ్వసిస్తారని ప్రశ్నించారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో ఉండి తెలుగుదేశం పార్టీ నేతలపై విమర్శలు చేయడం ద్వారా రాజకీయంగా ఎదగపచ్చని భావించడం భ్రమేనన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు, కార్యకర్తలు అందరినీ కలుపుకొని పనిచేస్తున్న నేపథ్యంలో తమ రాజకీయ భవిష్యత్తుపై భయంతోనే ఇలాంటి విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. వ్యక్తిగత విమర్శలకు స్వస్తి పలికి నిర్మాణాత్మక రాజకీయాలు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్ రామచంద్ర గౌడ్, పార్టీ రాష్ట్ర నాయకుడు గ్యానం సుబ్బారావు, బీసీ సెల్ నాయకులు బలగాని వెంకటేశ్వర్లు, పురిని శ్రీనివాసరెడ్డి, తెలుగు యువత నాయకులు పిన్ని దేవప్రసాద్, చాపల జాలరం, తదితరులు పాల్గొన్నారు.

ఈ నెల 27న ఒంగోలులో "పైడి శ్రీ" స్మారక సభ

స్మారక సభ కరపత్రాలను విడుదల చేసిన నీలం నాగేంద్ర



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టంబర్ 19)

ఈ నెల 27 న ఒంగోలు ఇండియన్ మెడికల్ హాల్ లో పైడి శ్రీ 13 వ స్మారక సభ నిర్వహిస్తున్నామని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దార అంజయ్య తెలిపారు. శనివారం స్థానిక దళిత హక్కుల పరిరక్షణ సమితి కార్యాలయం వద్ద కార్యక్రమానికి సంబందించిన కరపత్రాలను నీలం నాగేంద్ర విడుదల చేసారు. ఈ సందర్భంగా దార అంజయ్య మాట్లాడుతు ఒంగోలు గద్దలగుంట కు చెందిన పైడి తేరేష్ బాబు చిన్నప్పటి నుండి కళాకారడున్నారు. తాను చదివిన సి య స్ ర్ శర్మ కాలేజీ లో స్వయంగా నాటికలు రాసి నటుడుగానే కాకా దర్శకత్వం వహించేవాడన్నారు. ప్రముఖ సినీ సాంగిక దర్శకుడు వందేమాతరం శ్రీనివాస్ మరియు సినీ రచయిత మరుదురి రాజా పైడి శ్రీ సహా విద్యార్థులన్నారు.పైడి తేరేష్ బాబు ఆల్ ఇండియా రేడియో వ్యాఖ్యాతగా సెలెక్ట్ అయ్యి మొదట రామగుండంలో పని చేసారన్నారు. తరువాత హైదరాబాద్‌కు బదిలీ పై వెళ్లి ఉర్దూ సాహిత్యం తో సహవాసం చేసి తెలుగు గజల్ మొగల్ శ్రీ నారాయణరెడ్డి స్ఫూర్తి తో తెలుగు గజల్ లో రచించండన్నారు. దళిత ఉద్యమ ప్రభావం తో మనువాత సాహిత్యనికి అభ్యుదయ సాహిత్యానికి వ్యతిరేకంగా దళితుల వాడుక భాషతో అక్రకుల సాహిత్య దిక్కరా రచనలు చేసాడన్నారు. ఈ టీవీలో ప్రసారమైన "విధి" సీరియల్ రచయిత పైడి శ్రీ కి విశేషామైన కీర్తి ప్రతిష్టలు తెచ్చిందన్నారు. కావున దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు అధ్యక్షతన జరిగే పైడి తేరేష్ బాబు 13 వ స్మారక కార్యక్రమాన్ని జయప్రదం చెయ్యాలని, అంబేద్కర్ వాదులు, కవులు, కళాకారులు, రచయితలకు దార అంజయ్య విజ్ఞప్తి చేశారు.

కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో పూర్తిగా విఫలం

కరువుకు కారణం చంద్రబాబు

ప్రభుత్వం పై వైసిపి ఒంగోలు నియోజకవర్గ ఇన్‌ఛార్జి చుండూరి రవిబాబు ఫైర్



(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, ఒంగోలు, సెప్టంబర్ 19)

కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చటంలో పూర్తిగా విఫలం అవ్వటమే కాకుండా, నిత్యం అబద్దాలతో ప్రజలను మోసం చేస్తుందని వైసిపి ఒంగోలు నియోజక వర్గం ఇన్చార్జ్ చుండూరి రవిబాబు కూటమి ప్రభుత్వం పై ఫైర్ అయ్యారు. ఒంగోలు వైసిపి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో రవిబాబు మాట్లాడుతూ 50 ఏళ్ళు నిండిన ప్రతి ఒక్కరికి పింఛన్ ఇస్తామని, రాష్ట్రంలోని ప్రతి మహిళకు నెలకు రూ. 15 వందలు ఇస్తామని, ఉద్యోగం రాని ఉద్యోగులకు నిరుద్యోగ భృతి కింద నెలకు రూ. 3 వేలు ఇస్తామని, 20 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇచ్చిన హామీలను గాలికి వదిలేసారని విమర్శించారు. గత ప్రభుత్వంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి నిర్మించిన మెడికల్ కాలేజీలు, పోర్టులను అమ్ముకుంటూ రాష్ట్రాన్ని అంగటి సరుకుగా మార్చారని రవిబాబు ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కరువు, ప్రకృతి విపత్తు రావడానికి కారణం ప్రభుత్వం అని విమర్శించారు. దేశమంటే మట్టి కాదు, దేశమంటే మనుషులు అని నమ్మిన పార్టీ వైసిపి అన్నారు. ప్రజలందరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే, రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అవినీతిని పక్కనపెట్టి, అభివృద్ధివైపుగా అడుగులు వేయాలని చుండూరి రవిబాబు ప్రభుత్వాన్ని సూచించారు. ఒంగోలు నగరంలో మంచినీటి ని మున్సిపాలిటీ అమ్ముకుంటుందన్నారు. పైపులైన్లు రిపేర్ లో ఉన్న ప్రాంతాలలో వాటర్ ట్యాంకర్లను పంపించి ఇంటికి 10 రూపాయలు వంతున డబ్బులు వసూలు చేసి మరీ నీళ్లు అందిస్తున్నారని విమర్శించారు. వైసిపి కొత్తపట్నం మండల అధ్యక్షులు లంకపోతు అంజిరెడ్డి మాట్లాడుతూ రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో నియోజకవర్గంలోని అన్ని స్థానాలలో వైసీపీ పోటీ చేస్తుందని, అందుకు కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రచారంలో ప్రభుత్వ వైఫల్యాలను ఎండ కొడుతూ, జగన్మోహన్ రెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి పనులను విపరీతంగా ప్రచారం చేయాలని ఈ సందర్భంగా కోరారు. సమావేశంలో ఒంగోలు పార్లమెంటు వైసిపి నియోజకవర్గం పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, ఏడుకొండలు, పులుసు సురేష్‌బాబు, దేవరపల్లి రమణయ్య, మలిశెట్టి దేవా, సన్ని, వెంకు, తదితరులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

జిల్లా పోలీసు కార్యాలయంలో పరిశుభ్రత కార్యక్రమాలు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, సెప్టెంబర్ 19)

జిల్లా పోలీస్ కార్యాలయం, పోలీస్ స్టేషన్లలో పారిశుధ్యం, పరిశుభ్రత కార్యక్రమాలను జిల్లా పోలీసులు నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర" కార్యక్రమంలో భాగంగా, ప్రతి నెల మూడో శనివారం నిర్వహించే పారిశుధ్యం, పరిశుభ్రత కార్యక్రమాలను ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది జిల్లా పోలీస్ కార్యాలయంతో పాటు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లలో నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను శుభ్రం చేయడంతో పాటు ఆవరణలోని చెత్త, పిచ్చి మొక్కలను తొలగించారు. చెట్లకు పాదులు తీసి నీరు పోశారు. పోలీస్ స్టేషన్లు, కార్యాలయాల పరిసరాలను పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉంచేలా పారిశుధ్య కార్యక్రమాలను చేపట్టారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, పరిశుభ్రమైన వాతావరణం ఆరోగ్యకరమైన, ఆహ్లాదకరమైన వాతావరణానికి దోహదపడుతుందని జిల్లా పోలీసులు తెలిపారు. పోలీస్ సిబ్బంది విధులు నిర్వహించే కార్యాలయాలు, పోలీస్ స్టేషన్లను ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. అనంతరం పోలీస్ అధికారులు, సిబ్బంది కలిసి స్వచ్ఛత కార్యక్రమంలో పాల్గొని ప్రతిజ్ఞ చేశారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్ఐలు రమణారెడ్డి, సీతారామిరెడ్డి, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మైదుకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తనిఖీ





(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, సెప్టెంబర్ 19)

మైదుకూరు ప్రభుత్వ ఆసుపత్రిని స్థానిక ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ శనివారం సందర్శించి, ఆసుపత్రిలోని మౌలిక సదుపాయాలను, అధికారుల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆసుపత్రిలో ప్రజలకు ఎంతో అవసరమైన మార్చురీ గది, పోస్టుమార్టం గది, పోలీస్ ఔట్‌పోస్ట్, డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు సంబంధించిన స్థలాలను, నిర్మాణ ఏర్పాట్లను సంబంధిత అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి ప్రాంగణంలో నెలకొన్న పలు సమస్యలను స్థానికులు, రోగులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. సమస్యలపై తక్షణమే స్పందించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఆసుపత్రికి సంబంధించిన రోడ్డు నిర్మాణ పనులతో పాటు, విద్యుత్ స్తంభాల పునరుద్ధరణ పనులను వెంటనే ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు, ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక వసతుల కల్పన పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని స్పష్టం చేశారు. అనంతరం, ఆసుపత్రిలోని వార్డులను సందర్శించి చికిత్స పొందుతున్న రోగులను స్వయంగా పరామర్శించారు. వారికి అందుతున్న వైద్య సేవలు, సదుపాయాలపై ఆరా తీశారు. ప్రతి ఒక్క రోగికీ మెరుగైన ఉచిత వైద్యం అందేలా వైద్యులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' లో భాగస్వామ్యం :


పరిశీలన అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో నిర్వహించిన 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో ఎమ్మెల్యే గారు పాల్గొన్నారు. స్వయంగా ఆసుపత్రి పరిసరాల్లోని చెత్తను సేకరించి పారిశుద్ధ్య పనుల్లో భాగస్వాములయ్యారు. పరిసరాల పరిశుభ్రత అనారోగ్య నివారణకు తొలిమెట్టు అని, ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను సామాజిక బాధ్యతగా భావించి భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.



మున్సిపల్ అధికారుల పై చర్యలు చేపట్టాలి

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, సెప్టెంబర్ 19)


కందుకూరు మున్సిపాలిటీ పరిధిలో యాదవుల విలువైన స్థలాలను ఆక్రమించుకుంటున్న అగ్రకులస్తులకు అనుకూలంగా వ్యవహరిస్తున్న మునిసిపల్ అధికారుల చర్యలను ఖండిస్తున్నట్లు 139 బీసీ కులాల జేఏసీ రాష్ట్ర చైర్మన్ మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. కందుకూరు టౌన్‌లో 60 అడుగుల రోడ్డు నందు మల్లె తోటలో నందు యాదవ కులానికి చెందిన అమ్మనబోయిన బసవయ్య యానాది స్థలాలను అగ్రకులానికి చెందిన వ్యక్తి ఆక్రమించుకుని గోడలు కొట్టుకుంటే ఇది అన్యాయం అని, మా స్థలాన్ని ఆక్రమించుకున్నారని జిల్లా కలెక్టర్‌కి అర్జీ రూపంలో తెలుపగా, మునిసిపల్ అధికారులకు సమస్య పరిష్కరించమని తెలుపగా మునిసిపల్ అధికారులు అగ్రకులానికి చెందిన వ్యక్తుల ఒత్తిడికి లోనై రాత్రి సుమారు 8 గంటల సమయంలో స్థలాన్ని కొలతలు కొలిచారన్నారు. ఇది ఎంతవరకు న్యాయమని ప్రశ్నించారు. బండ్లు పోయే దారి ఉంటే దానిని ఆక్రమించి మీకు దారి లేదు అని చెబుతూ గోడ నిర్మించగా మునిసిపల్ అధికారులు కంటి తుడుపు చర్యగా ఒకపక్క గోడను తొలగించి ఏదో న్యాయం చేసినట్లు వ్యవహరించడం సరైఎంది కాదన్నారు. విలువైన స్థలాన్ని కబ్జా చేసిన వ్యక్తికి మద్దతుగా మునిసిపల్ అధికారులు వ్యవహరించటం దుర్మార్గమని అన్నారు. గతంలో కూడా శ్రీవిద్య రమణయ్య స్థలాన్ని కూడా ఇలాగే కబ్జా చేశారని, ఇటీవల కాలంలో కాళిదాసు వీధిలో కూడా యాదవుల స్థలాన్ని కబ్జా చేశారని, నేడు బసవయ్య యానాదుల స్థలాలను కబ్జా చేస్తూ అధికారులతో లాలూచీ వ్యవహారం నడుపుతూ యాదవులకు అన్యాయం చెయ్యాలని మునిసిపల్ అధికారులు భావిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని శ్రీనివాసులు హెచ్చరించారు.



చెత్త రోడ్ మీద వేస్తే రూ.500 ఫైన్

పరిసరాలు, పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత
వ్యాపారస్తులందరికి ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరి
పన్నుల వసూళ్ళలో దూసుకపోతున్న నగర కమీషనర్
ప్రతి రోజు రూ.3 లక్షల టార్గెట్
వీధి దీపాలు, మంచినీళ్ళు,
ముగు కాల్వల సమస్యల పై
ప్రత్యేక నమోదు కేంద్రం
ఫిర్యాదు అందిన 24 గంటల నుండి
48 గంటల్లో సమస్యల పరిష్కారం
సమస్య ఏదైనా నా దృష్టికి తీసుకరండి
కమిషనర్ రామ్మోహన్‌రావు

(షణ్ముఖ వెలుగు, పొదిలి, సెప్టెంబర్ 19)




పొదిలి నగర పంచాయతీ నూతన కమీషనర్ రామ్మోహన్‌రావు పాలనలో తనదైన మార్క్ చూపిస్తున్నారు. స్వచ్ఛ హి కార్యక్రమంలో భాగంగా పలుప్రాంతాల్లో పర్యటిస్తు రొడ్ల పైన చెత్త వేస్తే రూ.500 జరిమానా విధిస్తామని హెచ్చరిస్తున్నారు. మురుగు కాల్వలు, నీళ్ళు, వీధి దీపాల సమస్యల పై కార్యాలయంలో ప్రత్యేక నమోదు కేంద్రం ఏర్పాటు చేశామని ప్రజలు దానిలో నమోదు చేసిన 48 గంటల్లో సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. ఇంటి పన్నుల వసూళ్లలో ప్రతి రోజు రూ.3 లక్షల టార్గెట్ పెట్టుకొగా లక్షన్నర దాకా వసూలు చేస్తున్నామన్నారు. వ్యాపారస్తులందరు ట్రెడ్ లైసెన్స్ తీసుకొవాలని ట్రెడ్ లైసెన్స్ ఫిజులు నూతనంగా మార్పులు తీసుకొచ్చినట్లు తెలిపారు. పట్టణ ప్రజలు సహకరించి పన్నులు త్వరగా చెల్లించాలని, చెత్త విషయంలో సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మైదుకూరు అమ్మవారి శాల దసరా ఉత్సవాల్లో రియల్ ఎస్టేట్ ప్రముఖుడు పత్తి సుబ్బారావు ఉదారత

రూ.1,62,000 భారీ విరాళం

మాతృభూమి పై మమకారం..
అమ్మవారిపై అపార భక్తి





(షణ్ముఖ వెలుగు, మైదుకూరు, సెప్టెంబర్ 19)

మైదుకూరు శ్రీ అమ్మవారి శాలలో శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక శోభతో జరుగనున్నాయి ఈ పావనత్సవాల శోభను మరింత ద్విగుణీకృతం చేస్తూ, మైదుకూరు టౌన్ నాలుగు రోడ్లల్లో ఏర్పాటు చేయనున్న నాలుగు విద్యుత్ దీపాల కటౌట్లకు, అమ్మవారి భారీ కటౌట్లకు గాను మైదుకూరు (ముత్తులూరుపాడు) కు చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, స్వర్గీయ పత్తి భీమయ్య, పత్తి నాగమ్మల మనవడు పత్తి సుబ్బారావు రూ.1,62,000 భారీ విరాళంగా అందజేశారు.

ఉన్నత స్థానంలో ఉన్నా
మరవని మాతృభూమి పై మమకారం :

హైదరాబాద్ నగరంలో రియల్ ఎస్టేట్ రంగంలో వ్యాపారం చేస్తూ ఉన్నత స్థానంలో స్థిరపడినప్పటికీ, పత్తి సుబ్బారావు గారు తన సొంత ఊరిని, గ్రామ దేవత అయిన అమ్మవారిని ఎన్నడూ మరచిపోలేదు. హోదా ఎంత పెరిగినా తన మూలాలను గుర్తుంచుకుంటూ, గత కొన్ని సంవత్సరాలుగా అమ్మవారి శాల దసరా ఉత్సవాల అభివృద్ధికి, నిర్వహణకు తనవంతు సాయం అందిస్తూ నిరంతరం అండగా నిలుస్తున్నారు.

దానగుణానికి వెల్లువెత్తిన ప్రశంసలు
కొనియాడిన ఆర్యవైశ్య సభ, పట్టణ ప్రజలు

పత్తి సుబ్బారావు గారు అమ్మవారి శాల అభివృద్ధికి, శరన్నవరాత్రి ఉత్సవాలకు అందజేసిన రూ.1,62,000 విరాళం, ఆయన నిరంతర సేవా నిరతిపై పట్టణవ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి. ఆర్యవైశ్య సభ అభినందనలు: వ్యాపారంలో ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పటికీ, సొంత ఊరి అమ్మవారి సేవలో భాగస్వామి అవుతూ ఆర్యవైశ్య సమాజానికి కీర్తిప్రతిష్టలు తెస్తున్న పత్తి సుబ్బారావు గారిని ఆర్యవైశ్య సభ ప్రతినిధులు ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రతీ ఏటా దసరా ఉత్సవాలకు కొండంత అండగా నిలుస్తున్న ఆయన దానగుణాన్ని మైదుకూరు పట్టణ ప్రజలు, ఆర్యవైశ్యులు విపరీతంగా కొనియాడారు. ఈ సందర్భంగా అమ్మవారి శాల నిర్వహణ కమిటీ, ఆర్యవైశ్య సంఘం, మైదుకూరు ప్రజలు పత్తి సుబ్బారావు ఉదారతను అభినందిస్తూ, ఆయన కుటుంబానికి ఆ శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు.

ఉప్పుటూరులో 'స్వచ్ఛాంధ్ర - స్వర్ణాంధ్ర'

పరిశుభ్రతే ఆరోగ్యానికి మూలం
డాక్టర్ దాసరి చంద్రశేఖర్

(షణ్ముఖ వెలుగు, పర్చూరు, సెప్టెంబర్ 19)



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర' కార్యక్రమంలో భాగంగా ఉప్పుటూరు గ్రామ పంచాయతీ పరిధిలో శనివారం ఉదయం విస్తృత అవగాహన కార్యక్రమం జరిగింది. గ్రామాన్ని పరిశుభ్రంగా, రోగాల బారిన పడకుండా ఆదర్శవంతమైన గ్రామంగా (స్వచ్ఛ ఉప్పుటూరు - స్వర్ణ ఉప్పుటూరు) తీర్చిదిద్దడమే లక్ష్యంగా గ్రామస్తులకు పలు మార్గదర్శకాలను వివరించారు. ఈ సందర్భంగా ఉప్పుటూరి ప్రభుత్వ హోమియో వైద్యులు డాక్టర్ దాసరి చంద్రశేఖర్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత లోపిస్తే డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ వంటి సీజనల్ వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి స్వచ్ఛమైన గ్రామావిష్కరణలో పంచాయతీ వారికి సహకరించాలని, ముఖ్యంగా ఇళ్లలో ఉత్పత్తి అయ్యే తడి చెత్త, పొడి చెత్తను విడివిడిగా భద్రపరిచి, పంచాయతీ పారిశుధ్య కార్మికులకు మాత్రమే అందజేయాలేగాని; రోడ్లపై, ఖాళీ స్థలాల్లో వేయరాదని, అలాగే ఇళ్ల పరిసరాలు, డాబాలు, పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పూలకుండీల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసి, దోమల అభివృద్ధిని నియంత్రించాలని, ఒకసారి వాడి పారేసే ప్లాస్టిక్ వస్తువులు, కవర్ల వాడకాన్ని పూర్తిగా నిలిపివేసి, బట్ట సంచులను అలవాటు చేసుకోవాలనీ, కాచి చల్లార్చిన నీటిని తాగాలని, అలాగే ఆ తాగునీటి పాత్రలపై మూతలు ఉంచాలనీ, భోజనానికి ముందు, బహిర్భూమికి వెళ్లి వచ్చిన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలనీ, బహిరంగ మల, మూత్ర విసర్జనను పూర్తిగా మానేయాలని, అప్పుడు మాత్రమే మనం మన ఉప్పుటూరుని ఒక ఆదర్శవంతమైన స్వచ్ఛ గ్రామంగా మార్చగలమని చెప్పి, అనంతరం స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నీలం వెంకట రామకృష్ణ మరియు పంచాయితీ సిబ్బంది రామారావు, వెంకటేష్, పోతురాజు, రత్న కుమారి, పద్మావతి, సత్య , స్వచ్ఛంద సేవకురాలు కే నాగరాజా, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.